RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :194 | మంగళవారం నవంబర్ 10, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

బస్తర్‌లో భద్రతా దళాలతో కలిసి మోదీ దీపావళి వేడుక

- బస్తర్‌లో సీఆర్‌పీఎఫ్ జవాన్లతో దీపావళి జరుపుకున్న ప్రధాని మోదీ.
- మావోయిస్టులపై పోరులో జవాన్ల త్యాగాలు వెలకట్టలేనివి.
- దశాబ్దాల పోరాటంలో దేశం విజయం సాధించింది.
- నక్సలిజం నుంచి దేశంలోని జిల్లాలకు విముక్తి.
- గత ఏడాది విధుల్లో ఒక్క సీఆర్‌పీఎఫ్ జవాన్ కూడా మృతి చెందలేదు.
- సాయుధ నక్సలిజం అంతమైనా.. దిమాగీ నక్సల్స్‌తో అప్రమత్తంగా ఉండాలి.
- భద్రతా దళాల ధైర్యం, అంకితభావంతోనే విజయం సాధ్యమైంది.



ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ (ూవీ ఝీతీవఅనఝీ వీశీఎఅ) పర్యటించారు. జవాన్లతో కలిసి దీపావళి (ణఅఝశ్రీఅ ఎఱ్ఫ్ర ఝిఝఅం) వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్ క్యాంపులో మాట్లాడుతూ.. దేశ అంతర్గత శత్రువుల వల్ల ఎప్పుడూ ప్రమాదమేనని అన్నారు. వారి పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నక్సలిజం, ఉగ్రవాదంపై పోరులో ఎంతో మంది జవాన్లు అమరులయ్యారని పేర్కొన్నారు. మావోయిస్టు తీవ్రవాదం (మ్ఝీశీఅర్ వఱ్తీవఎఅంఎ)పై దశాబ్దాలుగా సాగిన పోరాటంలో విజయం సాధించినందుకు ఈ దీపావళి వేడుకలు చాలా ప్రత్యేకమైనవని పేర్కొన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పని చేస్తోన్న పోలీసు సిబ్బంది, భద్రతా దళాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు.

'ఈ ఏడాది దీపావళి నిజంగా ప్రత్యేకమైనది. 40-50 ఏళ్ల తర్వాత మనకు ఇలాంటి పండగ వచ్చింది. మావోయిస్టులపై దశాబ్దాలుగా సాగిన పోరాటంలో దేశం సంపూర్ణ విజయం సాధించిన తొలి దీపావళి ఇదే. ఇది మనం సాధించిన అసాధారణ విజయం. నక్సలిజం పూర్తిగా అంతమవ్వడంతో ఇప్పుడు దేశంలోని ప్రతి జిల్లా తిరుగుబాటు నుంచి విముక్తి పొందింది. ప్రజలు ధైర్యంగా బయటకు రాగలుగుతున్నారు. ఇదంతా ధైర్యవంతులైన లక్షలాదిమంది సైనికులు చేసిన పోరాట ఫలితమే. అందుకే నేను ఈ రోజు మీతో కలిసి దీపావళి జరుపుకోవడానికి వచ్చాను.

2లో..

సొరంగం తవ్వుకుని..

రెండోసారి పారిపోయిన ఆడపులి..!



2లో..

తగ్గిన క్యాన్సర్ మందుల ధరలు.. అమల్లోకి



2లో..

సైబర్ దాడులు.. పాత ఏపీఐలను వెంటనే తొలగించండి: సజ్జనార్



2లో..

రాష్ట్రంలోని అగ్ని ప్రమాదాలపై హోం మంత్రి అనిత ఆరా



2లో..


కూటమికి 58.90 శాతం ఓట్లు.. వైకాపాకు 33.56 శాతం.
పట్టణాల్లో కూటమికి 59.9 శాతం ఓట్ల ఆధిక్యం.
స్థానిక ఎన్నికల్లో కూటమికి
ప్రజల నీరాజనం
: చంద్రబాబు
TELUGU DESAM PARTY
స్థానిక ఎన్నికల్లో కూటమికి 58.90% ఓట్లు.
వైకాపాకు 33.56% ఓట్లు మాత్రమే.
పట్టణాల్లో కూటమికి 59.9% ఓట్లు.
మేయర్, చైర్‌పర్సన్ పదవుల్లో
94% విజయం
13 మేయర్ పదవుల్లో
12 కూటమి కైవసం
87 చైర్‌పర్సన్ పదవుల్లో
82 గెలుపు

అమరావతి: రాష్ట్రంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించామని సీఎం చంద్రబాబు అన్నారు. స్థానిక ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల కంటే కూటమికి ప్రజాదరణ పెరిగిందని వివరించారు.

"స్థానిక ఎన్నికల్లో కూటమికి 58.90 శాతం ఓట్లు వచ్చాయి. వైకాపాకు 33.56 శాతం ఓట్లు వచ్చాయి. 2024 ఎన్నికలతో పోల్చితే.. వైకాపా ఓట్లు 6.25 శాతం తగ్గాయి. స్థానిక ఎన్నికల్లో కూటమి మెజారిటీ దాదాపు 25.34 శాతం వరకు ఉంది. పట్టణాల్లో 59.9 శాతం కూటమికి వచ్చాయి. రెండున్నరేళ్ల పాలన తర్వాత ప్రజా స్పందనకు ఇదో ఉదాహరణ. మంచి రాజకీయాలు సుపరిపాలనకు నాంది అనే నమ్మకం మరోసారి రుజువైంది. పట్టణాల్లో కూటమి 94 శాతం స్ట్రయిక్‌రేట్ సాధించింది. జడ్పీటీసీల్లో కూటమి స్ట్రయిక్ రేట్ 87.5 శాతంగా ఉంది. ఎంపీటీసీల్లో 90 శాతానికిపైగా కూటమి గెలుచుకుంది. పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా కూటమికి ప్రజలు నీరాజనం పలికారు" అని చంద్రబాబు వివరించారు.

2లో..

కేసీఆర్ అప్పులకు రూ.లక్షల కోట్ల వడ్డీ కడుతున్నాం



2లో..

- పదేళ్లలో రాష్ట్రాన్ని జీతాలు ఇవ్వలేని స్థితికి తెచ్చారు.
- 2024 జనవరి నుంచి ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు.
- ప్రభుత్వానికి చేసిన పనుల బిల్లులు 20లోపు చెల్లింపు.
- ఇప్పటివరకు రూ.2 లక్షల కోట్లకు పైగా వడ్డీ చెల్లించాం.



పట్నం నరేందర్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలి

- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అరెస్టుపై కేటీఆర్ ఖండన.
- కార్యకర్త అంత్యక్రియలకు వెళ్తుండగా అరెస్టు చేశారని ఆరోపణ.
- బాధిత కుటుంబాన్ని పరామర్శించడం కూడా నేరమా? అని ప్రశ్న.
- నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయపెడుతున్నారని విమర్శ.
- కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ భయపడదు.

2లో..

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 10, 2026

సంపాదకీయం

భ్రాంతిలో బతికితే ఫలితమిదే!

ఫలితాలు ఏకపక్షంగా వచ్చాయని గతంలో జగన్ అండ్ కో వలె కూటమి నేతలు కూడా రెచ్చిపోతే 2029లో ఫలితాలు చేదుగా ఉండే ప్రమాదం ఉంది.

ఎమ్మెల్యేలు అరాచకంగా వ్యవహరిస్తున్న నియోజకవర్గాలలో వెంటనే పరిస్థితిని చక్కదిద్దాల్సిన అవసరం ఉంది.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి కూటమి పార్టీల మధ్య మరింత సమన్వయం పెరగాల్సిన అవసరం కనబడుతోంది. సీట్ల సర్దుబాటులో లుకలుకలు తలెత్తడం ఎక్కడైనా సహజం. అయితే కలసి ఉంటే కలదు సుఖమని తెలుసుకోకుండా ఎవరికి వారు మేమే తోపులం అని చెప్పుకొని విర్రవీగితే అందరికీ మొహం పగులుతుంది.

అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న తర్వాత కూడా జగన్ అండ్ కో తమ వైఖరి మార్చుకోలేదు. ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల్లో ఓటమి తర్వాత అందుకు కారణాలను సమీక్షించుకుంటుంది. తప్పులు పునరావృతం కాబోవని ప్రజలకు హామీ ఇస్తుంది. మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేస్తారో చెప్పుకొంటుంది. జగన్ అండ్ కో ఇందుకు భిన్నమైన వైఖరి తీసుకున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే నరుకుతాం, చంపుతాం అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. రప్పా రప్పా అన్న నినాదాన్ని అందిపుచ్చుకున్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో కత్తులు, గొడ్డళ్లకు స్థానం లేదని మరచిపోయి వాటినే చేతబట్టి వైసీపీ శ్రేణులు ప్రదర్శనలు చేశాయి. దీంతో అధికారంలో లేనప్పుడే ఇలా ఉంటే అధికారంలోకి వస్తే ఇంకెంతగా రెచ్చిపోతారోనన్న భయం ప్రజల్లో ఏర్పడింది. ఈ కారణంగానే స్థానిక సంస్థలకు ఎన్నికల్లో వైసీపీ ఓటింగ్ శాతం పడిపోయింది.

కమ్యూనిస్టులు ముఖ్యంగా, సీపీఎం పార్టీ ఈ ఎన్నికలపై చేస్తున్న విమర్శలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. వైసీపీ కంటే అధికంగా ఆ పార్టీ నేతలు కొందరు బాధపడటం వింతగా ఉంది. 2021లో అక్రమాలపై ఆ పార్టీ నోరు విప్పకపోవడం గమనార్హం.

జగన్ రెడ్డి ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకుంటే ఆయనకే మంచిది. తాను భ్రమల్లో జీవిస్తూ కార్యకర్తలనూ భ్రమల్లో జీవింపజేయడం వల్ల ప్రయోజనం ఉండదు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులను ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత సమీక్షించుకుంటే ఆయనకే మంచిది.

2024లో కూటమి భారీ మెజారిటీ సాధించడానికి లేదా అధికారంలోకి రావడానికి చంద్రబాబు-పవన్ కల్యాణ్-లోకేశ్ మాత్రమే కారణం కాదు. ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్ రెడ్డి కూడా కూటమిని గెలిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారు! ఇప్పుడు కూడా ఆయన తన వైఖరిని మార్చుకోకుండా 2029లో కూడా కూటమినే గెలిపించడానికి ఉత్సాహపడుతున్నారు!

'అంతా భ్రాంతియేనా... కలగా మిగిలి పోయేనా!'... ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ నేతలు, కార్యకర్తల పరిస్థితి ఇలాగే ఉండి ఉంటుంది. నిజానికి స్థానిక ఎన్నికల ఫలితాలను చూసి ప్రతిపక్షం డీలా పడిపోవాల్సిన అవసరం లేదు. అయితే వైసీపీ పరిస్థితి వేరు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందనీ, జగన్మోహన్‌రెడ్డి మళ్లీ రావాలని, తమకు ఆయనే కావాలని ప్రజలు అల్లాడిపోతున్నారని తాము నమ్మడమే కాకుండా అందరినీ నమ్మించే ప్రయత్నం చేశారు. జగన్‌రెడ్డి ఎక్కడకు వెళ్లినా ప్రజలు పోటెత్తుతున్నారని భ్రమలు కల్పించారు. ఆయన పెళ్లిళ్లవంటి శుభకార్యాలకు హాజరైనప్పుడు కూడా ర్యాంపులు ఏర్పాటు చేసి హడావిడి చేశారు. జగన్‌రెడ్డిని చూడ్డానికి జనం అంతులేని ఆత్రుతతో ఉన్నారన్న భావన కలిగించేలా ఎంపిక చేసిన కొంత మందిని ఆయన వద్దకు పరుగు పరుగున వెళ్లేలా డ్రామాలు ఆడించారు. పరామర్శలకు వెళ్లినప్పుడు చేసే హడావిడికి అంతే లేదు. జగన్‌రెడ్డికి ఇంత క్రేజ్ ఏమిటి? అని సొంత మీడియాతో పాటు పేటీఎం బ్యాచ్‌తో చిడతలు కొట్టించారు. 2024 ఎన్నికల్లో జగన్‌రెడ్డిని ఓడించడం ద్వారా తప్పు చేశామని ప్రజలు తెలుసుకున్నారని నమ్మబలికారు. స్టేజ్ మేనేజ్‌మెంట్‌తో సొంత పార్టీ కార్యకర్తలను భ్రమల్లో జీవించేలా చేశారు. స్థానిక ఎన్నికల ఫలితాలు వెలువడటంతో ఈ వాపంతా ప్రచారాల స్టిరాయిడ్స్ ఫలితమేనని తేలిపోయింది. జగన్ అండ్ కో చేసిన ప్రచారం నిజమేనని నమ్మిన పార్టీ శ్రేణులు ఇప్పుడు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏ రాజకీయ పార్టీ అయినా కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపడానికి తనకు ప్రజాదరణ పెరిగిందని చెప్పుకొనే ప్రయత్నం చేస్తూ ఉంటుంది. వైసీపీ మాత్రం ఇందుకు భిన్నంగా భ్రాంతిలో బ్రతకడానికి అలవాటుపడేలా కార్యకర్తలను మార్చివేసింది. నిజంగానే ప్రజాభిప్రాయం కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారుతోందా? అని తటస్థులు సైతం సందేహించేలా చేయడంలో జగన్ అండ్ కో సక్సెస్ అయ్యారు. అయితే 2024 ఎన్నికల నాటి పరిస్థితితో పోల్చితే ప్రజాభిప్రాయంలో పెద్దగా మార్పు లేదని స్థానిక ఎన్నికల ఫలితాలతో తేటతెల్లం అయింది.

అక్రమాలు నిజమా?

ఈ ఎన్నికల్లో అక్రమాలు, అరాచకాలు చోటుచేసుకున్నాయని జగన్ అండ్ కో గొంతు చించుకుంటున్నారు. కానీ, వారి హయాంలో చోటు చేసుకున్న అరాచకాలతో పోల్చితే ఇవి ఏపాటివో అర్థమవుతుంది. అంతే కాదు! జగన్ అండ్ కో ప్రచారం చేస్తున్నట్టుగా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడి ఉంటే... ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ అక్రమాలకు పాల్పడలేకపోయింది. పాల్పడినా ప్రజలే ఎదిరించి నిలబడతారు. అలాగని రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు న్యాయబద్ధంగా, సజావుగా జరిగాయని కూడా చెప్పలేం. ఎంపిక చేసుకున్న కొన్ని ప్రాంతాల్లో అధికార కూటమి ఫలితాలను తనకు అనుకూలంగా మలచుకొనే ప్రయత్నం చేయకపోలేదు. ఉదాహరణకు, పులివెందుల మునిసిపాలిటీనే తీసుకుందాం. అక్కడ ఎన్నికలు న్యాయంగా, సక్రమంగా జరిగి ఉంటే మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిని వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీల స్వల్ప మెజారిటీతో గెలుచుకొని ఉండేవారని చెబుతున్నారు. అక్కడక్కడా ఎన్నికల ఫలితాలు తారుమారు అయి ఉండవచ్చునుగానీ మొత్తంగా చూస్తే కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రచారం చేస్తున్నట్టుగా వ్యతిరేకత ఏర్పడలేదని మాత్రం స్పష్టం అవుతోంది. సజావుగా ఎన్నికలు జరిగిన ప్రాంతాలలో కూడా అధికార కూటమికీ ప్రతిపక్షానికీ మధ్య ఓట్ల తేడా 20శాతానికి పైగా ఉంది. వైసీపీ బలంగా ఉండే ప్రాంతాలలో ఈ వ్యత్యాసం ఐదు శాతం మాత్రమే ఉంది. దీన్ని బట్టి ప్రతిపక్షం ఆరోపిస్తున్నట్టుగా ఎన్నికల్లో పెద్దగా అవకతవకలు జరగలేదని భావించవచ్చు. జగన్‌రెడ్డి ఆరోపించినట్టు ప్రజాస్వామ్యం నిజంగానే ఖూనీ అయి ఉంటే అనంతపురం నగర పాలక సంస్థను వైసీపీ ఎలా గెలుచుకోగలదు? కమ్యూనిస్టులు ముఖ్యంగా, సీపీఎం పార్టీ ఈ ఎన్నికలపై చేస్తున్న విమర్శలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. వైసీపీ కంటే అధికంగా ఆ పార్టీ నాయకులు కొందరు బాధపడటం వింతగా ఉంది. 2021లో జరిగిన అక్రమాలపై అప్పుడు ఈ పార్టీ నోరు విప్పకపోవడం గమనార్హం.

ఎప్పటికప్పుడే.. ఎన్నికల పరీక్ష!

జగన్ అండ్ కో ఆక్రోశాన్ని పక్కన పెడితే స్థానిక ఎన్నికల ఫలితాలు అధికార -- ప్రతిపక్షాలకు మార్గనిర్దేశనం చేశాయి. ప్రజాభిప్రాయం ఎప్పుడూ స్థిరంగా ఉండదు. అందుకే ఒక ఎన్నికల ఫలితంతో మరో ఎన్నికను పోల్చలేం. స్థానిక ఎన్నికల ఫలితాలు సాధారణ ఎన్నికలకు గీటురాయి కాకపోయినా రాజకీయ పార్టీలకు ప్రజలు అంతర్లీనంగా ఒక సందేశం ఇస్తుంటారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన పుర పోరుకు తెలుగుదేశం పార్టీ దూరంగా ఉండింది. అక్కడక్కడా పార్టీ నాయకులు కొన్ని మునిసిపాలిటీలలో మాత్రమే పోటీకి దిగారు. అలా పోటీకి దిగిన జేసీ ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి మునిసిపాలిటీని గెలుచుకోగలిగారు. ఇప్పుడు వైసీపీ ఎన్నికలకు దూరంగా లేదు. దాదాపుగా అన్ని స్థానాల్లో పోటీకి దిగింది. 2021లో జరిగిన ఎన్నికల్లో 90శాతం పైగా స్థానాలు గెలుచుకున్నామని వైసీపీ నాయకులు జబ్బలు చరుచుకోగా... ఇప్పుడు 95శాతంపైగా సీట్లు సాధించామని, జిల్లా పరిషత్‌లను నూటికి నూరు శాతం గెలుచుకున్నామని కూటమి నాయకులు గొప్పలు చెప్పుకొంటున్నారు. అయితే, ప్రజలు అప్పుడూ ఇప్పుడూ రాజకీయ పార్టీలకు తాము చెప్పాలనుకున్నది చెప్పారు. ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలంటారు. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నయానా భయానో దాదాపుగా అన్ని స్థానాలనూ గెలుచుకున్న వైసీపీ... ఒదిగి ఉండకపోగా తన వికృత రూపాన్ని బాహాటంగా ప్రదర్శించింది. నిజానికి అప్పటి వరకు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత ఏర్పడలేదు. స్థానిక ఎన్నికల తర్వాత జరిగిన సంఘటనలు, చోటుచేసుకున్న అరాచకాలతో ప్రజలు విసిగిపోయారు. రాష్ట్రంలో చట్టబద్ధ పాలన లేకుండా చేశారు. జగన్‌రెడ్డి మద్దతుదారులు సైతాన్ల వలె రెచ్చిపోయారు. మహిళలు అని కూడా చూడకుండా ఎదిరించిన వారందరిపైనా విరుచుకుపడ్డారు. మొత్తం రాష్ట్రాన్ని ఒక జైలుగా మార్చారు. రాష్ట్రంలో భయానక వాతావరణం కల్పించడమే కాకుండా నోళ్లకూ చేతులకూ పనిచెప్పారు. హుందాగా రాజకీయాలు చేసిన ఎంతో మంది రెడ్డి సామాజిక వర్గం నాయకులను చూశాం. జగన్‌రెడ్డి రాజకీయాలలోకి వచ్చిన తర్వాత ఆ సామాజిక వర్గానికి చెందిన కొందరిలో విపరీత పోకడలు ప్రవేశించాయి. మా ఓటర్లు వేరు అని సజ్జల రామకృష్ణారెడ్డి ఒక సందర్భంలో వ్యాఖ్యానించడం గుర్తుండే ఉంటుంది.

ఎడిటర్ చైతన్య

పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా కూటమికి ప్రజల నీరాజనం: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

"ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగడం వల్లే ఈ ఫలితాలు వచ్చాయి. కడప జిల్లాలో రౌడీ రాజకీయం అంతమైంది. 9 పట్టణ స్థానిక సంస్థలు కూటమికే దక్కాయి. స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఇలాగే ఉంటాయి. గొడ్డలి పార్టీ హిట్ అండ్ రన్ రాజకీయాలకు కాలం చెల్లింది. రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కూటమిగా పని చేశాం. అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, పల్నాడు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో అసలు వైకాపాకి ప్రజా మద్దతే రాలేదు. కూటమి అభ్యర్థులను గెలిపించిన రాష్ట్ర ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. రెండున్నరేళ్లలో అభివృద్ధికి దక్కిన ఆమోదమిది.. సుపరిపాలనకు దక్కిన గౌరవమిది.

సూపర్ ఎల్‌నినో వంటి తీవ్ర కరవు వచ్చినా ఇబ్బందులు రాకుండా చూశాం. సాంకేతికత సాయంతో ముందస్తు అంచనాలు వేస్తూ హెచ్చరికలు జారీ చేశాం. ఒక వైపు తుపాన్లు, మరోవైపు ఎన్నికలు జరుగుతున్నా.. ప్రజల కోసమే ఆలోచించా. తుపాను వల్ల ప్రజలు కష్టాలబారిన పడితే.. జగన్ ఒక్క మాటైనా మాట్లాడారా? ఈ ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల పద్ధతి తీసుకొచ్చాం. మేయర్, ఛైర్‌పర్సన్ పదవుల్లో 94 శాతం కూటమికే వచ్చాయి. రాష్ట్రంలోని 100 పట్టణ స్థానిక సంస్థల్లో 82 శాతం వార్డుల్లో కూటమి జయకేతనం ఎగురవేసింది. 13 మేయర్ పదవుల్లో 12 గెలిచాం. 87 ఛైర్‌పర్సన్ పదవుల్లో 82 సాధించాం. తెదేపా 70, జనసేన 20, భాజపా 4 చొప్పున మేయర్, ఛైర్ పర్సన్ పదవులు సాధించాయి. 3,941 వార్డుల్లో 3,233 వార్డులు కూటమి గెలుచుకుంది.. అంటే మొత్తం వార్డుల్లో 82 శాతం. 22 పట్టణ స్థానిక సంస్థల్లో వైకాపా ఒక్క వార్డునూ గెలవలేకపోయింది." అని చంద్రబాబు అన్నారు.

కేసీఆర్ అప్పులకు రూ.లక్షల కోట్ల వడ్డీ కడుతున్నాం: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హకీంపేట్: మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లలో జీతాలు ఇవ్వలేని పరిస్థితికి కేసీఆర్ తీసుకొచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరి1 నుంచి ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి పదో తేదీ లోపు నిధులు విడుదల చేస్తున్నామని, ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రతినెలా 20లోపు బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులకు ఏటా రూ.80వేల కోట్లు వడ్డీ కడుతున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల కోట్లకు పైగా వడ్డీ కట్టామన్నారు.

'రైతన్నతో ఆత్మీయ సభ' పేరిట వికారాబాద్ జిల్లా హకీంపేట్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.9,050 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఎకో పామాయిల్ ఫ్యాక్టరీ, నాచారం నుంచి కొత్వాల్‌గూడ వరకు రూ.5వేల కోట్ల విలువైన రేడియల్ రోడ్ నిర్మాణం సహా వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.." రైతు కుటుంబం నుంచి వచ్చిన నన్ను మీ గుండెల్లో పెట్టుకున్నారు. తెలంగాణ సీఎంగా ఈ జన్మంతా గుర్తుపెట్టుకునేలా ఆశీర్వదించారు. ఈ ప్రాంతం నుంచి చాలా మంది మంత్రులు వచ్చినా పాలమూరు నుంచి వలసలు ఆగలేదు. ఎన్ని దశాబ్దాలు గడిచినా మన ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. మనకు కావాల్సింది ఇచ్చేటోడు.. 75 ఏళ్లలో ఎవరూ రాలేదు.

పాలమూరు నుంచి ఎంపీగా గెలిచిన కేసీఆర్ జిల్లా రుణం తీర్చుకుంటారని ఆశించాం. పాలమూరు జిల్లా నుంచి పోటీ చేసి కేసీఆర్ సీఎంగా గెలవాలని ఆశించారు. కానీ, కేసీఆర్ మాత్రం పాలమూరు జిల్లా ప్రజల గుండెల మీద తన్ని గజ్వేల్‌కు వెళ్లారు. నాడు సాధించిన మక్తల్-నారాయణపేట ప్రాజెక్టును పక్కన పెట్టారు. మరోసారి మక్తల్-నారాయణపేట-కొడంగల్ పథకానికి కార్యరూపం ఇస్తే.. దాన్ని కూడా అడ్డుకుంటామని అంటున్నారు. అలాంటి వారు తెలంగాణకు అవసరమా?" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్నం నరేందర్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతున్న ఆయన్ని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ఇది నిదర్శనమన్నారు. "పరామర్శించేందుకు వెళ్తున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ప్రొరోగ్ అవకుండా 88 రోజుల పాటు పార్లమెంట్.. ఆ బిల్లు కోసమేనా..?

ఈ ఏడాది ఆగస్టులో పార్లమెంట్ ఉభయ సభలు నిరవధికంగా వాయిదాపడినప్పటికీ.. సమావేశాలు ముగిసినట్లు (ప్రొరోగ్ అయినట్లు) మాత్రం ఇంకా ప్రకటన వెలువడలేదు. అలా గత 88 రోజులుగా పార్లమెంట్ వర్షాకాల సెషన్ ప్రొరోగ్ అవకుండా కొనసాగుతుండటం గమనార్హం. ఈ క్రమంలోనే 2008 నాటి రికార్డు బద్దలైంది. నాడు వరుసగా 87 రోజుల పాటు పార్లమెంట్ ప్రొరోగ్ అవలేదు.

సాధారణంగా సభలను ఉభయ సభాపతులు నిరవధికంగా వాయిదా వేసిన రెండు మూడు రోజుల్లో సమావేశాలు ముగిసినట్లు గ్రతీశీతీశీస్త్రబవ) రాష్ట్రపతి ప్రకటిస్తుంటారు. కానీ, ఈసారి మాత్రం ఆగస్టు 13వ తేదీనే వర్షాకాల సమావేశాలు ముగిసినా.. నేటి వరకు దీనిపై ముగింపు ప్రకటనేదీ రాలేదు. అంటే వర్షాకాల సమావేశాల నిర్వహణకు రాష్ట్రపతి ఆర్టికల్ 85(1) కింద జారీ చేసిన ఉత్తర్వులు ఇప్పటికీ అమల్లో ఉన్నట్లే లెక్క. సమావేశాలు ఇంకా ముగియలేదని దీని అర్థం. రాష్ట్రపతి మళ్లీ 85(1) కింద పిలుపు ఇవ్వాల్సిన అవసరం లేకుండానే ఎప్పుడు కావాలంటే అప్పుడు సమావేశాలు నిర్వహించే అధికారం పార్లమెంటరీ వ్యవహారాలశాఖకు ఉంటుంది.

మహిళా రిజర్వేషన్ల కోసమేనా..?

మహిళా రిజర్వేషన్ల అమలు కోసమే కేంద్రం ఈసారి పార్లమెంట్‌ను ప్రొరోగ్ చేయలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 నుంచి అమలు చేసేందుకు వీలుగా తేనున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు కోసం కేంద్రం త్వరలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించే అవకాశం ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ నియోజకవర్గాల బిల్లును ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. సరిపడా సంఖ్యాబలం లేక నాడు ఆమోదం పొందలేదు. ఇది ఆమోదం పొందితే.. లోక్‌సభలో సభ్యుల సంఖ్య 543 నుంచి 850కి పెరుగుతుంది.

గతంలో ఇలా..

కాగా.. గతంలోనూ పార్లమెంట్ పలుమార్లు ఇలా ప్రొరోగ్ అవకుండా సుదీర్ఘకాలం కొనసాగిన సందర్భాలున్నాయి.

బస్తర్‌లో భద్రతా దళాలతో కలిసి మోదీ దీపావళి వేడుక

మొదటిపేజీ తరువాయి

దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే.. దృఢ సంకల్పంతో, స్పష్టమైన వ్యూహంతో శత్రువులను ఎదుర్కొని ఓడించాలి. 2014లో భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే దేశం అంతర్గత భద్రతా ముప్పులపై దృష్టి సారించింది. దేశానికి సేవ చేసేందుకు ప్రజలు నాకు అవకాశం ఇచ్చారు. నేను ప్రధానిగా బాధ్యతలు స్వీకరించాక మార్పు మొదలైంది. గతంలో నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మావోయిస్టుల కంటే ఎక్కువగా సైనికులే ప్రాణాలు కోల్పోయారు. 2010లో దంతేవాడలో నక్సలైట్లతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారు. అయినప్పటికీ ఆనాటి ప్రభుత్వాలు నక్సలిజాన్ని నయంకాని వ్యాధిగా భావించి..దానిని పట్టించుకోకుండా వదిలేశాయి. 47 ఏళ్లలో తొలిసారిగా ఒక అద్భుతం జరిగింది. గతేడాది కాలంలో విధి నిర్వహణలో ఒక్క సీఆర్‌పీఎఫ్ జవాన్ కూడా ప్రాణాలు కోల్పోలేదు. దేశంలో సాయుధ నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. కానీ దిమాగీ నక్సల్స్ ఇంకా మన మధ్యే తిరుగుతున్నారు. వారితో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది' అని మోదీ పేర్కొన్నారు.

సారంగం తప్పుకుని..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. కాంక్రీటు ఎన్‌క్లోజర్‌లో ఉన్న ఓ ఆడపులి.. అత్యంత చాకచక్యంగా సారంగం తప్పుకుని అక్కడి నుంచి పారిపోవడం చూసి ఫారెస్ట్ అధికారులు షాకయ్యారు. మరో విషయమేంటంటే.. ఆ పులి ఇలా రిజర్వ్ ప్రాంతం నుంచి తప్పించుకోవడం (అస్త్రతీవంం ణఅస్త్రం ఎబఅవశ్రీ ఎశీ జుంఖ్మిజూవ) రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్ లో పులుల సంతతిని పెంచడంలో భాగంగా ఇటీవల బిహార్ నుంచి ఓ మూడేళ్ల ఆడపులిని తీసుకొచ్చారు. రాయల్ బెంగాల్ టైగర్ జాతికి చెందిన ఈ ఆడపులి 'రాణి'ని అక్టోబరు 5న బుక్సా టైగర్ రిజర్వ్‌లో విడిచిపెట్టారు. అయితే, రెండువారాలకే ఈ పులి టైగర్ రిజర్వ్ నుంచి పారిపోయింది. దాదాపు 13 రోజుల పాటు పులి కోసం తీవ్ర గాలింపు చేపట్టిన అటవీశాఖ అధికారులు.. నవంబరు 3న అస్సాంలోని రైమోనా టైగర్ రిజర్వ్‌కు సమీపంలోని ఓ నది వద్ద దాన్ని గుర్తించారు. ఆ మరుసటి రోజు తీసుకొచ్చి బుక్సాలోని 25-మైల్ టవర్ వద్ద ఎన్‌క్లోజర్‌లో బంధించారు.

అయితే, ఆదివారం మధ్యాహ్నం ఆ పులి అక్కడ నుంచి తప్పించుకన్నట్టు అధికారులు గుర్తించారు. కాంక్రీట్ గోడల మధ్య బంధించినప్పటికీ పులి బయటకు రావడంతో వారు ఆశ్చర్యపోయారు. అక్కడకు వెళ్లగా.. సారంగం కన్పించింది. పులి తన పంజా సాయంతో సారంగం తవ్వి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు నిర్ధరణకు వచ్చారు. దీంతో మళ్లీ గాలింపు ముమ్మరం చేశారు. పులిని వెతకడం కోసం దాదాపు 60 మంది అటవీశాఖ సిబ్బందిని మోహరించారు. మూడు కుంకీ ఏనుగులను కూడా రంగంలోకి దించారు. అయితే, ఇప్పటికే చాలా దూరం వెళ్లి ఉంటుందని, దాని రేడియో కాలర్ సిగ్నల్స్ కూడా అందట్లేదని అధికారులు వెల్లడించారు. అయితే, పులులు ఇలా సారంగం తవ్వడం అత్యంత అరుదని అటవీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అస్సాం అడవుల్లో మగ పులితో బంధం ఏర్పరుచుకోవడం వల్లే రాణి తప్పించుకుని ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

తగ్గిన క్యాన్సర్ మందుల ధరలు.. అమల్లోకి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: క్యాన్సర్ నివారణ మందుల కనీస ధరలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. 1,364 క్యాన్సర్ నిరోధక ఔషధాల ధరలు తగ్గాయి. దీని వల్ల పేషంట్లకు ఏటా రూ.3,540.38 కోట్లు ఆదా కానుంది. 670 బ్రాండ్ల ధరల్లో 50 శాతం కంటే ఎక్కువ తగ్గినట్లు కేంద్రం పేర్కొంది. ఎంఆర్‌పీలో అత్యధికంగా 96.45 శాతం తగ్గింపు ఉందని తెలిపింది .

జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) సిఫార్సుల మేరకు 137 రకాల క్యాన్సర్ ఔషధాలపై ట్రేడ్ మార్జిన్లను పరిమితం చేసినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఇప్పటికే వెల్లడించింది. సవరించిన ఔషధ ధరల జాబితాలను రిటెయిలర్లు, డీలర్లు, ఆసుపత్రులు తమ ప్రాంగణాల్లో, వెబ్‌సైట్లలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణ అధికారులు పర్యవేక్షిస్తారు. ఎన్‌పీపీఏ వెబ్‌సైట్‌లో ధరలు చూసుకుని, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్ల (1800-111-255) ద్వారా వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

సైబర్ దాడులు.. పాత ఏపీఐలను వెంటనే తొలగించండి: సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఏఐ ఆధారిత సైబర్ దాడులు జరుగుతున్న తరుణంలో మరింత అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, క్విక్ కామర్స్ సంస్థలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు భద్రతా వ్యవస్థల్ని బలోపేతం చేయాలన్నారు. థర్డ్ పార్టీ మాడ్యూళ్లు, ఏపీఐ సేవలకు పటిష్ఠ రక్షణ కల్పించాలన్నారు. "పాత సాఫ్ట్‌వేర్లు, భద్రత లేని ఏపీఐలతో సైబర్ ముప్పు పొంచి ఉంది. సైబర్ నేరగాళ్లు ఏఐ ఏజెంట్లతో ఆర్థిక సంస్థల నెట్‌వర్క్‌లలో లోపాలను గుర్తిస్తున్నారు. పేమెంట్ ఏపీఐల ద్వారా మ్యూల్ ఖాతాల్లోకి నిధులు మళ్లిస్తున్నారు. అందువల్ల వినియోగంలో లేని పాత ఏపీఐలను వెంటనే తొలగించాలి. నగదు విడుదల చేసే వ్యవస్థలకు పటిష్ఠ భద్రత కల్పించాలి. అసాధారణ లావాదేవీలను గుర్తించేలా పరిమితులు విధించాలి. నగదు బదిలీకి ముందు పూర్తి స్థాయి కేవైసీ తప్పనిసరి చేయాలి. భారీ లావాదేవీలకు ఉన్నతాధికారుల ఆమోదం తప్పనిసరి చేయాలి. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ టీమ్ మాక్ డ్రిల్ నిర్వహించాలి. ఐటీ, సైబర్ భద్రతా బృందాలు సమన్వయంతో పని చేయాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి. cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలి" అని సజ్జనార్ సూచించారు.

రాష్ట్రంలోని అగ్ని ప్రమాదాలపై హోం మంత్రి అనిత ఆరా

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రం

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 10, 2026

వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

హైదరాబాద్ నవంబర్ 9 జన తెలంగాణ

వికారాబాద్ జిల్లా కొడంగల్ లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎకో-పామ్ ఫ్యాక్టరీకి శ్రీకారం, రైతు బహిరంగ సభ లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....

దేశవ్యాప్తంగా దీపావళి 8వ తేదీన వస్తే.. కొడంగల్ ప్రజలకు మాత్రం ఒక రోజు ముందుగానే వచ్చింది. కొడంగల్ గడ్డపై తొమ్మిది వేల ఐదు వందల కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరగడం చాలా ఆనందంగా ఉంది.లి ఇది కదా అభివృద్ధి. ఇది కొడంగల్ చరిత్రలో నిలిచిపోయే ఘట్టం.

రాష్ట్ర అభివృద్ధి కోసం, అన్ని వర్గాల సంక్షేమం కోసం, మన ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతున్నారు.ఈ మాదిరిగా ప్రజల కోసం కష్టపడే ముఖ్యమంత్రుల్లో లిఅనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారిని చూశాను. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని చూస్తున్నాను.

అనాడు వైఎస్ పేదల కోసం అనేక పథకాలు అమలు చేస్తే.. ఇయ్యాల రేవంత్ రెడ్డి కూడా అనేక పథకాలను అమలు చేస్తున్నారు. ఎవరైనా సరే అభివృద్ధిని స్వాగతించాల్సిందే.

ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. అనేక ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నా.. సంక్షేమ పథకాలను ఆపడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం.. ఈ రెండింటినీ జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్తోంది ప్రజా ప్రభుత్వం.

ముఖ్యమంత్రి చాలా దూరదృష్టితో పని చేస్తున్నారు. ఇప్పుడు



చేస్తున్న అభివృద్ధి ఫలాలు రేపు మన బిడ్డల భవిష్యత్తు కోసమే. ఈ విషయాన్ని అందరూ ఆలోచించాలి.

మన రాష్ట్రానికి అతి త్వరలోనే మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయి. వచ్చే నెల డిసెంబర్ లో తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్రానికి వేల కోట్ల పెట్టుబడులను తీసుకురాబోతున్నారు.లి

అంతేకాదు.. క్రీడలకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తున్నారు.

రానున్న ఒలింపిక్స్ ను మన తెలంగాణలో జరిపేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటిన మన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారు. ఇది కదా ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న గొప్ప నిర్ణయాలు.

యువతను విదేశాలకు పంపించడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తోంది. మంత్రి వివేక్ వెంకటస్వామి గారి ఆధ్వర్యంలో లివిద్యార్థులకు జపాన్ తో పాటు ఇతర విదేశీ భాషలను నేర్పిస్తోంది.లిఅని పేర్కొన్నారు

ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం కనిపిస్తోంది. రైతులందరూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.లి ఎల్ నినోను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేక రకాల చర్యలు తీసుకుంటోంది. ఇందులో మనం కూడా భాగస్వాములం కావాలి. ప్రకృతి విపత్తును మనం ఆపలేము. కానీ, దానిని ఎదుర్కొనే శక్తి, సంకల్పం మన దగ్గర ఉందనీ తెలిపారు

ప్రజా ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలను మన ఆడబిడ్డల పేర్ల మీదనే అమలు చేస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు... ఇతర సంక్షేమ పథకాలు కావచ్చు.. అన్నీ మహిళల పేరు మీదనే ఉన్నాయి.లి ఇది ప్రజా ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న గొప్ప గౌరవం.

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే గొప్ప సంకల్పం నిజంగా అభినందనీయం.లి దీనిని ప్రతి ఒక్కరూ స్వాగతించాలి. ఇప్పటికే రైతు సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఉన్నాయి.

సోద, సోదరీమణులారా.. మన రాష్ట్రాన్ని మనం అభివృద్ధి చేసుకుందాం. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం.

మనమంతా కలిస్తేనే తెలంగాణ ముందుకు వెళ్తుంది. అని అన్నారు

రాయదుర్గంలో ఘనంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' సంబరాలు

ఇందిరమ్మ టవర్స్ గ్రాండ్ లాంచింగ్.. 484 మంది లబ్ధిదారుల హాజరు

లాటరీలో ఎంపికైన వారికి ప్లాట్లు కేటాయించాం: హౌసింగ్ ఏఈ వాణి

హైదరాబాద్: నవంబర్ 9 జన తెలంగాణ

రాయదుర్గం ప్రాంతంలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' సంబరాలను ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు స్థానికంగా పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ టవర్స్ గ్రాండ్ లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించగా, సుమారు 484 మంది లబ్ధిదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఒకే వేదికపైకి చేరడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది.

ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ వాణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో



ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ లాటరీ విధానం ద్వారా ఎంపికైన వారికి నిబంధనల ప్రకారం ప్లాట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.

మొదటి విడతలో భాగంగా కోర్ ఏరియాలో ప్లాట్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టనున్నట్లు వివరించారు. లాటరీలో ఎంపికైన లబ్ధిదారులు సంబంధిత ప్రక్రియకు సహకరించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయింపులు జరుగుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

ఇందిరమ్మ టవర్స్ గ్రాండ్ లాంచింగ్ కార్యక్రమం లబ్ధిదారుల్లో కొత్త ఆశలు నింపింది. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ప్లాట్ల కేటాయింపు ప్రకటన ఊరటనిచ్చింది. తమకు కేటాయించిన స్థలాల్లో భవిష్యత్తులో సొంత నివాసాలను నిర్మించుకోవచ్చనే ఆశాభావాన్ని లబ్ధిదారులు వ్యక్తం చేశారు.

దీపావళి పండుగ సంబరాలు, ఇందిరమ్మ టవర్స్ ప్రారంభ కార్యక్రమం ఒకేసారి నిర్వహించడంతో వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. పండుగ సంతోషంతో పాటు సొంతింటి కల నెరవేరుతుందనే నమ్మకం లబ్ధిదారుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న భరోసాను మరోసారి చాటిచెప్పింది.

గోదావరి ఫేజ్--2, 3 తాగునీటి ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి:

జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 9 జన తెలంగాణ

ఘన్‌పూర్‌లో 1,170 ఎంఎల్‌డీ డబ్ల్యూటీపీ, 80 ఎంఎల్ ఎంబీఆర్ నిర్మాణ పనుల పరిశీలన

కాంక్రీట్ నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

పైప్‌లైన్, టన్నెల్ పనులకు అదనపు యంత్రాలు, కార్మిక బృందాలను సమకూర్చాలి

ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పురోగతి సాధించాలి

అక్టోబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసేలా పనులు వేగవంతం చేయాలి

హైదరాబాద్ మహానగర భవిష్యత్తు తాగునీటి అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్--2, 3 పనులను మరింత వేగవంతం చేయాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి, ఐఏఎస్ అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు.

సోమవారం గోదావరి ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎండీ, పైప్‌లైన్ నిర్మాణం, టన్నెల్ తవ్వకం, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (డబ్లూ), మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (వీదీ=) పనుల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, పెండింగ్ పనులు, నిర్దేశించిన మైలురాళ్లు, వాటి పూర్తికి అవసరమైన కాలవ్యవధిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఘన్‌పూర్‌లో 80 ఎంఎల్ ఎంబీఆర్ పనుల పరిశీలన:

ఘన్‌పూర్ వద్ద నిర్మిస్తున్న 80 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ పనులను ఎండీ పరిశీలించారు. ముఖ్యంగా రిజర్వాయర్ కాంక్రీట్ పనులను పరిశీలించి, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు.

కాంక్రీట్ పనుల్లో నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతా పరీక్షలు నిర్వహిస్తూ నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పనుల వేగంతో పాటు నిర్మాణాల నాణ్యత, పటిష్ఠతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

1,170 ఎంఎల్‌డీ డబ్ల్యూటీపీ పనులను వేగవంతం చేయాలి:

అనంతరం ఘన్‌పూర్ వద్ద నిర్మిస్తున్న రోజుకు 1,170 మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యం గల వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులను ఎండీ పరిశీలించారు. ప్లాంట్‌లోని వివిధ యూనిట్ల నిర్మాణ పురోగతి, సివిల్ పనులు, ఇతర సాంకేతిక అంశాలపై అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యాలను



చేరుకునేలా పనుల్లో వేగం పెంచాలని, వివిధ విభాగాల పనులను సమాంతరంగా చేపట్టాలని ఆదేశించారు.

పైపుల తయారీ, రవాణా, ట్రెంచింగ్, లేయింగ్, వెల్డింగ్, జాయింటింగ్ తదితర పనుల్లో మరింత వేగం పెంచాలని ఆదేశించారు. అవసరమైన అదనపు యంత్రాలు, కార్మిక బృందాలను రంగంలోకి దించి వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో పనులు చేపట్టాలని సూచించారు.

టన్నెల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి:

ప్రాజెక్టులో భాగంగా కొనసాగుతున్న టన్నెల్ నిర్మాణ పనుల పురోగతిపైనా ఎండీ ప్రత్యేకంగా సమీక్షించారు. టన్నెల్ తవ్వకం, ఇతర అనుబంధ పనులను వేగవంతం చేయాలని, అందుబాటులో ఉన్న యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.

పైప్‌లైన్, టన్నెల్, డబ్ల్యూటీపీ, ఎంబీఆర్ నిర్మాణ పనులు ఒకదానితో మరొకటి అనుసంధానమై ఉన్నందున అన్ని పనులను సమాంతరంగా, సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రతి 15 రోజులకు ఒకసారి పురోగతి సమీక్ష:

ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన రోజునే ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షించాలని సూచించినట్లు ఎండీ గుర్తుచేశారు. ప్రతి సమీక్షలో నిర్దేశించిన లక్ష్యాలు, వాస్తవంగా పూర్తయిన పనులు, పెండింగ్ పనులు, జాప్యానికి గల కారణాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

నిర్మాణ సంస్థలు ప్రతి పనికి స్పష్టమైన మైలురాళ్లు నిర్ణయించుకుని, వాటికి అనుగుణంగా పురోగతి సాధించాలని సూచించారు. పనుల పూర్తికి అవసరమైన మానవ వనరులు, యంత్ర సామగ్రి, మెటీరియల్‌ను ముందుగానే సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు.

అక్టోబర్ 2027 నాటికి పూర్తి చేయాలి:

గోదావరి ఫేజ్--2, 3 ప్రాజెక్టును అక్టోబర్ 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా పనులు వేగవంతం చేయాలని ఎండీ ఆదేశించారు. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ గ్రూవీజ), జలమండలి ఇంజినీరింగ్ అధికారులు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

నిర్మాణ సంస్థలు పూర్తి బాధ్యతతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

హైదరాబాద్ తాగునీటి భద్రతకు కీలకం:

రూ.7,360 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్--2, 3 ద్వారా మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు మొత్తం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించనున్నారు. ఇందులో 17.50 టీఎంసీలను హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, మరో 2.50 టీఎంసీలను ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పునరుజ్జీవనం, మూసీ పునరుజ్జీవనానికి వినియోగించనున్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తయితే వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరానికి అదనపు తాగునీటి వనరు అందుబాటులోకి రావడంతో పాటు భవిష్యత్తు తాగునీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించనుంది.

ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. మహేష్ కుమార్, జీఎం, డీజీఎంలు, ఇతర ప్రాజెక్టు అధికారులు, సంబంధిత నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మదీనాగూడలో వైభవంగా వాసవి గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ప్రారంభం



శేరిలింగంపల్లి హైదరాబాదు నవంబర్ 9 జన తెలంగాణ

మదీనాగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ షోరూం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ షోరూంను ఘనంగా ప్రారంభించారు.

షోరూం యజమాని రాజు, ఆయన కుమారులు ధీరజ్, సూరజ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షోరూంలో వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు, ఆకర్షణీయమైన స్కీములను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. బంగారు, వజ్రాభరణాల విభిన్న డిజైన్లతో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి వివిధ జ్యువెలరీ వ్యాపారవేత్తలు, మాజీ ఎమ్మెల్యే గణేష్ బండారి, సిల్వర్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

అతిథుల రాకతో షోరూం ప్రారంభోత్సవం సందడిగా, పండుగ వాతావరణంలో జరిగింది.

జేకే ఫెన్నర్ కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూకు మద్దతుగా గేట్ మీటింగ్

కార్మికుల సమస్యల పరిష్కారానికి కె. రాజయ్యకు మద్దతు ఇవ్వాలని నాయకుల విజ్ఞప్తి



పటాన్‌చెరువు, నవంబర్ 9 జన తెలంగాణ .

జేకే ఫెన్నర్ (ఇండియా) లిమిటెడ్ పరిశ్రమలో జరగనున్న కార్మిక సంఘం ఎన్నికల నేపథ్యంలో సీఐటీయూకు మద్దతుగా భారీ గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఐటీయూకు తమ మద్దతు ప్రకటించారు.

ఈ సంర్భంగా తెలంగాణ రాష్ట్ర సిఐటి యు ఉపాధ్యక్షులు మల్లికార్జున్ , సంగారెడ్డి జిల్లా సిఐటియు ట్రెజరీ రాజయ్యలు మాట్లాడుతూ కార్మికుల వేతనాలు, బోనస్, ఇతర సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాబోయే యూనియన్ ఎన్నికల్లో సీఐటీయూ అధ్యక్ష అభ్యర్థి కె. రాజయ్యకు కార్మికులందరూ మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఇతర యూనియన్లు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నాయని నాయకులు ఆరోపించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు, బోనస్ సాధన కోసం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ గేట్ మీటింగ్‌లో కె. సాంభయ్య, ఆర్.ఎస్. రాజ్ కుమార్, కె. ప్రవీణ్ రెడ్డి, ఎస్. బాబు, చి. లక్ష్మణ్, పి. కిషన్ రాథోడ్, ఎన్. సుదర్శన్, ఎ. నాయక్, వి. రాజు, ఎన్. కృష్ణ, ఎ. జయరాజ్, కె. శ్రీనివాస్, డి. ధర్మారావు, టీ0 సభ్యులు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి -- ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను స్వీకరించిన కమిషనర్

సైబరాబాద్ నవంబర్ 9, జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కార్పొరేషన్ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధిపతులు (నూణం) హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు ఓపిగ్గా విని, వాటి పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేశారు.





ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 26 ఫిర్యాదులు అందాయి. వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- టౌన్ ప్లానింగ్: 18
- ఇంజినీరింగ్: 4
- రెవెన్యూ: 2
- లేక్స్ (చెరువుల విభాగం): 1
- ట్రేడ్ లైసెన్స్: 1

ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య (+తీఅవఱుఅఽవ xణ) ట్రాకింగ్ లింక్ కేటాయించి నమోదు చేశారు. తద్వారా పారదర్శకతను పెంపొందించడంతో పాటు, తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిని ప్రజలు స్వయంగా తెలుసుకునే అవకాశం కల్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత శాఖల అధిపతులు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టి, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజల నుంచి అందే ఫిర్యాదులకు అన్ని శాఖలు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, సత్వర పరిష్కారం అందించడంతో పాటు మెరుగైన పౌర సేవలను అందించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

రాష్ట్రంలో ఉన్న కరువు కరణం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి

....ఎమ్మెల్యే డి .సుధీర్ రెడ్డి ....

హైదరాబాద్ నవంబర్ 9 జన తెలంగాణ

ముఖ్యమంత్రి కన్నెపల్లి ,మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర పోయిన వాళ్లను తీవ్రమైన పదజాలంతో మాట్లాడాడనీ మండిపడ్డారు

బర్రెలు కాసేవారు చిన్నవారు కాదు.....వాళ్ళు పైసా పైసా కూడబెట్టి మంచి ఉన్నతమైన స్థానం కు ఎదిగారు.

నన్ను బర్రెలు కాసేవారు అంటే నేను బాధపడననీ

నివు మాత్రం ఎలాంటి కస్టం లేకుండా భూమిపై కన్నువేసి అక్రమంగా సంపాదించినవు.

మేము కన్నెపల్లి మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించి నీళ్ళు పోతున్నాయి ఎత్తండి అన్నాం. అని

ఇరువై వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నది ఎత్తండి అని మేము చెప్పడం జరిగింది.

ఎన్డీఎస్ఏ కూడా రిపోర్ట్ కన్నెపల్లి నుండి నీటిని లిఫ్ట్ చేయచ్చు అని చెప్పిందనీ చెప్పారు

రాష్ట్రంలో ఉన్న కరువు కరణం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎందుకంటే ఉన్న నీళ్లను ఎత్తకుండా కిందికి వదిలారు.

నీకు కక్కసాదింపు లో బాగంగా కేసీఆర్ కు పేరు వస్తుంది అని నీళ్ళు ఎత్తలేదనీ గుర్తు చేశారు

గత వర్షాకాలంలో నీళ్లు ప్రవాహం ఎంత ఉన్నదో తెలుసు.

93.5దగ్గర నీటి ప్రవాహం ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయవచ్చు.

అక్కడ నుండి పంపు హౌస్ కు వెళ్ళడం జరిగింది అక్కడకు వెళ్తే మమ్ములను లోపలికి రాకుండా పోలీస్ లు అడ్డుకున్నారనీ అక్కడ లోపలికి పోకుండా అడ్డుకోవడంతో మాకు అనుమానం వచ్చింది ఎందుకుంటే మేడిగడ్డ దగ్గర శబ్దం వచ్చింది అందుకే ఇక్కడ కూడా కన్నెపల్లి దగ్గర లోపలికి రానివ్వలేదన్నారు

దేవాదుల ప్రాజెక్టు దగ్గర బరాజ్ లేదు మోటర్లతోనే పంపింగ్ చేస్తున్నారు సీతారామ దగ్గర కూడా బారజ్ లేదు. .పట్టిసీమ దగ్గర కూడా బరాజ్ లేదు..కానీ నీటి పంపింగ్ అవుతుంది

బ్యారేజ్ ఎప్పుడూ అవసరం నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఎండాకాలంలో అసరవం అవుతుందనీ

తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టు అని అనేక సందర్భాల్లో నిరూపితం అయింది.

మేము పోయి నిలదీసిన తర్వాత దేవాదుల ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేసి ఒక్క రోజు రెండు రోజు నడిపించి ఆఫ్ చేశారనీ అన్నారు

80నుండి 120రోజుల పాటు నీటిని లిఫ్ట్. చేసుకునే అవకాశం మనకు ఉన్నది లిఫ్ట్ చేయకుండా ఎన్డీఎస్ఏ సాకు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకుండా తమాషా చేస్తోంది.

రాష్ట్రంలో రైతులు సాగుకు,త్రాగుకు నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతుంటే వీళ్ళు ఏం చేస్తున్నారు. దద్దమ్మ కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నట్లు రిటైర్డ్ ఇంజనీర్ లను అవమానకరమైన మాటలు మాట్లాడుతాడనీ అన్నారు రానున్న రోజుల్లో హైద్రాబాద్ లో త్రాగు నీటి సమస్య వస్తె ప్రజలే నిన్ను నివు కోరుకున్న ట్రీట్మెంట్ ఇస్తారు. హైద్రాబాద్ ప్రజలు చాలా తెలివైన వారునీ తమ్ముడు 9తరగతి చదివి ఇప్పుడ స్వచ్ బయో కు చైర్మన్ అవుతాడనీ తెలిపారు అల్లుడికి మెడికవర్ హాస్పిటల్.....ఇంకో తమ్ముడు కు ఇంకో కంపెనీ.నీ మనవడికి ఫుట్ బాల్ ఇస్తామని మెస్సి ఇక్కడకు తెప్పిస్తివి.నీ అన్న తిరుపతి రెడ్డి ఏం పదవి లేకున్న కొడంగల్ లో కలెక్టర్ సైతం సెల్యూట్ చేస్తాడనీ కేసీఆర్ పెట్టిన ఎస్టిపి ల ద్వారా గ్రీన్ వాటర్ సప్లై చేస్తున్నారు.అది కేసీఆర్ ఘనతనే. అని

కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తాం అంటున్నావ్ నీతో సాధ్యం కాదు.దేశంలో అనేక రాష్ట్రంలో డ్యామ్ లు కొట్టుకుపోయి అక్కడకు ఎన్డీఎస్ఏ పోదు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వదు ముందస్తు ప్రణాళికలు లేకుండా ఉంటే నష్టం వస్తుంది అని ముందే ప్లాన్ చేశాం .యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను కూడా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కేసీఆర్ ఆలోచన చేశారు.నీ భాషను సరిచేసుకోవాలి అని మేము కోరుతున్నాం అని పేర్కొన్నారు జైపాల్ రెడ్డి పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలని పేపర్ లో చూస్తున్నాం.జైపాల్ రెడ్డి పేరు తీస్తే ఆయన ఎంత కోపం ఉండేనో అందరికీ తెలుసు. అని తిరుపతి రెడ్డి ఏం పదవి ఉన్నది అని కలెక్టర్, ఆర్డీఓ లు రావాలి నిండు సభలో రెవెన్యూ మంత్రి పచ్చి అబద్ధాలను మాట్లాడాడు.టీమ్స్ హాస్పిటల్ నిర్మించడానికి వచ్చినప్పుడు మా ముఖ్యమంత్రి కేసీఆర్ ను నేను రిక్వెస్ట్ చేశాను....ఒక్క రిజర్వాయర్,కావాలి..పార్క్ కావాలి....పోలీస్ స్టేషన్ కావాలి అని అడిగాను.వెంటనే జీవో ఇచ్చారు ....అప్పుడు కానీ ఈ ప్రభుత్వం వచ్చాక జీవో రద్దు చేశారు. అని తెలిపారు ...మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.పది ఏండ్ల ప్రభుత్వం లోపల కేసీఆర్ హయంలో ఏం చేయలేదని అంటున్నాడు రేవంత్ రెడ్డి. అని నేను మూడు ఏండ్లలో అన్ని చేశాను అంటున్నాడుపది ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉండే....ఇప్పుడు మూడు ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉన్నది ఒక్కసారి చూస్కో అని అన్నారు మేము అప్పుడు టిడిపి లో ఉన్నాం అనాడు కాలిపోయిన మోటర్లు అసెంబ్లీ ముందు తెచ్చి ధర్నా చేశారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంత ఘోరంగా ఇబ్బందులు పడ్డారు.అప్పుడు ఇదే రేవంత్ రెడ్డి ధర్నాలో కూసున్నారు గుర్తు చేశారు ఎస్సార్ ఎస్పీ కాలువ పూర్తి అయిన తర్వాత 5;6జిల్లాలోకి నీళ్ళు రావాలి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, మహారాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది కానీ చుక్క నీళ్లు రాలేదు.అప్పుడు మేము పెద్ద ఎత్తున ఆందోళన చేశాం.ఢిల్లీలో కూడా పెద్ద ఎత్తున ధర్నాలు చేశాం. అనీ పేర్కొన్నారు బాబ్లీ ప్రాజెక్టు కోసం ధర్నాలు చేస్తే రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నాడు.మేము చివరికి సుప్రీం కోర్టు కు కూడా వెళ్లడం జరిగింది.నాడు కేసీఆర్ హయంలో ఎక్కడ కూడా కరువు మండలాలు లేవు....అప్పుడు వరద నష్టం ఉండే.....ఇప్పుడు కరవు నష్టం అంటున్నారనీ దేవాదుల ప్రాజెక్టు వద్ద నీటిని ఎత్తిపోసి నీళ్లు ఇచ్చాం. అనీ ఆరోజు రాత్రి మేడిగడ్డ దగ్గర బాంబు పేలింది అని అక్కడ రైతులు అంటున్నారు.ఏదో కుట్ర జరిగినది అని అంటున్నారు.దేవాదుల ప్రాజెక్టు దగ్గర ఇప్పుడు కూడా టు టీఎంసీల నీరు ఉన్నదనీ అన్నారు రాష్ట్రంలో కరువు తెచ్చింది నివు...కరోనా సమయంలో అన్ని రాష్ట్రాలు,దేశాలు చేతులెత్తేశాయి.కానీ కేసీఆర్ అధైర్య పడకుండా దైర్యం చెప్పారు.ప్రతి ఒకరిని కాపాడుకుంటాను అని కేసీఆర్ చెప్పారు.ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం నాకు సంబంధం లేదు అని చేతులు ఎత్తేశాడనీ చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో అన్నారు కరువు వచ్చిన తెలంగాణకు ఇబ్బంది లేదని అన్నారు.తెలంగాణలో భూముల రెట్లు పెరిగాయి అన్నారు.ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు మిషన్ భగీరథ పథకం ఇక్కడ అమలు చేసిన తర్వాత ఆ పథకం కేంద్రం అమలు చేసింది దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఇస్తే పాలకుర్తి నీ ఎందుకు కరువు మండలంగా ప్రకటించావు.కరెంట్ పరిస్థితి ఏంటి....అప్పుడు 24గంటల కరెంట్ ఇచ్చారు ఇక్కడ కాదు మాట్లాడాల్సింది ఊర్లోకి వెళ్ళి పోలీస్ లు లేకుండా రా పోదాం ప్రజలను అడుగుదాం. పెన్షన్ లు ఎక్కడ పోయాయి..మహిళలకు ఫ్రీ బస్ అన్నావ్ మగవారికి డబుల్ ఛార్జీలు చేశావు.నేను రాజకీయంగా ఎప్పటి నుండో ఉన్నా మా నాన్న రాజకీయ నాయకుడు...నివు ఏంటి ప్రింటింగ్ ప్రెస్ నడిపించే వాడివి.గోడల మీద రాసేవాడివి.....అది కూడా రెంట్ కట్టకపోతే ఓనర్ నోటీస్ ఇచ్చాడు బ్రోకర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారు..ఇంకా మోసపోరు మా నాయకులను అనడం ఏంటి.....నేను 7సార్లు గెలిచాను.నివు ఏంటి....గడుపు వస్తె గెలుస్తావు నీ గురించి అంత తెల్సు..డబ్బు అంత కొడంగల్ లో పెడుతున్నావ్ అక్కడ కూడా నిన్ను చి కొడుతున్నారు నేను రైతు కుటుంబంలో పుట్టాను...వరంగల్ జిల్లా ప్రజలు నన్ను ఆదరిస్తారు నివు బద్మాష్ వీ....దొంగ సర్టిఫికెట్ లు దొంగ పనులు.మేడిగడ్డ ను రిపేర్ చేసేందుకు మూడు నెలల్లో చేసి చూపెడుతాం అన్నారు హరీష్ రావు ఎందుకు అప్పజెప్పడం లేదు అని పేర్కొన్నారు ఇప్పటికైన రాష్ట్రం బాగు చెయ్యి.రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.నీళ్ళు ఇవ్వు అన్ని మండలాలను ప్రకటించి ఆర్థిక సాయం చెయ్యి. అని డిమాండ్ చేశారు విత్తనాలు కొంటే డిక్లరేషన్ ఇవ్వాలని అంట...మాకు ఏం సంబంధం లేదని ఇదెక్కడి పరిస్థితి.గడ్డం గురించి మాట్లాడతారా.....ఎవరికి నష్టం వచ్చినప్పుడు వాళ్ళు పెంచుతారు తీసేస్తారు ..నేను కూడా ముప్పై ఏండ్లు పెంచాను మొన్న ఆరు ఏండ్లు తీసేసాను...ఇప్పుడు మళ్ళీ పెంచుతున్నాను.కరువులో ఆ బరాజ్ లు మనకు పని చేస్తాయి. తెలిపారు ఎమ్మెల్యే డి .సుధీర్ రెడ్డి .ముఖ్యమంత్రి కన్నెపల్లి ,మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర పోయిన వాళ్లను తీవ్రమైన పదజాలంతో మాట్లాడాడనీ తెలిపారు అంటున్నారు.దేవాదుల ప్రాజెక్టు దగ్గర ఇప్పుడు కూడా టు టీఎంసీల నీరు ఉన్నది రాష్ట్రంలో కరువు తెచ్చింది నివు...కరోనా సమయంలో అన్ని రాష్ట్రాలు,దేశాలు చేతులెత్తేశాయి.కానీ కేసీఆర్ అధైర్య పడకుండా దైర్యం చెప్పారు.ప్రతి ఒకరిని కాపాడుకుంటాను అని కేసీఆర్ చెప్పారు.ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం నాకు సంబంధం లేదు అని చేతులు ఎత్తేశాడనీ చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో అన్నారు కరువు వచ్చిన తెలంగాణకు ఇబ్బంది లేదని అన్నారు.తెలంగాణలో భూముల రెట్లు పెరిగాయి అన్నారు.ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు మిషన్ భగీరథ పథకం ఇక్కడ అమలు చేసిన తర్వాత ఆ పథకం కేంద్రం అమలు చేసిందన్నారు దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఇస్తే పాలకుర్తి నీ ఎందుకు కరువు మండలంగా ప్రకటించావు.కరెంట్ పరిస్థితి ఏంటి....అప్పుడు 24గంటల కరెంట్ ఇచ్చారు ఇక్కడ కాదు మాట్లాడాల్సింది ఊర్లోకి వెళ్ళి పోలీస్ లు లేకుండా రా పోదాం ప్రజలను అడుగుదాం. పెన్షన్ లు ఎక్కడ పోయాయి..మహిళలకు ఫ్రీ బస్ అన్నావ్ మగవారికి డబుల్ ఛార్జీలు చేశావు.నేను రాజకీయంగా ఎప్పటి నుండో ఉన్నా మా నాన్న రాజకీయ నాయకుడు...నివు ఏంటి ప్రింటింగ్ ప్రెస్ నడిపించే వాడివి.గోడల మీద రాసేవాడివి.....అది కూడా రెంట్ కట్టకపోతే ఓనర్ నోటీస్ ఇచ్చాడు బ్రోకర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారు..ఇంకా మోసపోరు మా నాయకులను అనడం ఏంటి.....నేను 7సార్లు గెలిచాను.నివు ఏంటి....గడుపు వస్తె గెలుస్తావు నీ గురించి అంత తెల్సు..డబ్బు అంత కొడంగల్ లో పెడుతున్నావ్ అక్కడ కూడా నిన్ను చి కొడుతున్నారు నేను రైతు కుటుంబంలో పుట్టాను...వరంగల్ జిల్లా ప్రజలు నన్ను ఆదరిస్తారు నివు బద్మాష్ వీ....దొంగ సర్టిఫికెట్ లు దొంగ పనులు.మేడిగడ్డ ను రిపేర్ చేసేందుకు మూడు నెలల్లో చేసి చూపెడుతాం అన్నారు హరీష్ రావు ఎందుకు అప్పజెప్పడం లేదు ఇప్పటికైన రాష్ట్రం బాగు చెయ్యి.....రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.నీళ్ళు ఇవ్వు అన్ని మండలాలను ప్రకటించి ఆర్థిక సాయం చెయ్యి.విత్తనాలు కొంటే డిక్లరేషన్ ఇవ్వాలని అంట...మాకు ఏం సంబంధం లేదని ఇదెక్కడి పరిస్థితి.గడ్డం గురించి మాట్లాడతారా.....ఎవరికి నష్టం వచ్చినప్పుడు వాళ్ళు పెంచుతారు తీసేస్తారు ..నేను కూడా ముప్పై ఏండ్లు పెంచాను మొన్న ఆరు ఏండ్లు తీసేసాను...ఇప్పుడు మళ్ళీ పెంచుతున్నాను.కరువులో ఆ బరాజ్ లు మనకు పని చేస్తాయి.వాళ్ళు పైసా పైసా కూడబెట్టి మంచి ఉన్నతమైన స్థానం కు ఎదిగారన్నారు నన్ను బర్రెలు కాసేవారు అంటే నేను బాధపడను.నివు మాత్రం ఎలాంటి కస్టం లేకుండా భూమిపై కన్నువేసి అక్రమంగా సంపాదించినవు.మేము కన్నెపల్లి మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించి నీళ్ళు పోతున్నాయి ఎత్తండి అన్నాం.ఇరువై వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నది ఎత్తండి అని మేము చెప్పడం జరిగిందన్నారు ఎన్డీఎస్ఏ కూడా రిపోర్ట్ కన్నెపల్లి నుండి నీటిని లిఫ్ట్ చేయచ్చు అని చెప్పింది.రాష్ట్రంలో ఉన్న కరువు కరణం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎందుకంటే ఉన్న నీళ్లను ఎత్తకుండా కిందికి వదిలారు.నీకు కక్కసాదింపు లో బాగంగా కేసీఆర్ కు పేరు వస్తుంది అని నీళ్ళు ఎత్తలేదు అని తెలిపారు గత వర్షాకాలంలో నీళ్లు ప్రవాహం ఎంత ఉన్నదో తెలుసు. అని 93.5దగ్గర నీటి ప్రవాహం ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయవచ్చు. అనీ అక్కడ నుండి పంపు హౌస్ కు వెళ్ళడం జరిగింది అక్కడకు వెళ్తే మమ్ములను లోపలికి రాకుండా పోలీస్ లు అడ్డుకున్నారనీ అక్కడ లోపలికి పోకుండా అడ్డుకోవడంతో మాకు అనుమానం వచ్చింది ఎందుకుంటే మేడిగడ్డ దగ్గర శబ్దం వచ్చింది అందుకే ఇక్కడ కూడా కన్నెపల్లి దగ్గర లోపలికి రానివ్వలేదు.దేవాదుల ప్రాజెక్టు దగ్గర బరాజ్ లేదు మోటర్లతోనే పంపింగ్ చేస్తున్నారు సీతారామ దగ్గర కూడా బారజ్ లేదు. .పట్టిసీమ దగ్గర కూడా బరాజ్ లేదు..కానీ నీటి పంపింగ్ అవుతుందన్నారు బ్యారేజ్ ఎప్పుడూ అవసరం నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఎండాకాలంలో అసరవం అవుతుంది.తెలంగాణ జీవనాడి కాళేశ్వరం ప్రాజెక్టు అని అనేక సందర్భాల్లో నిరూపితం అయిందనీ పేర్కొన్నారు మేము పోయి నిలదీసిన తర్వాత దేవాదుల ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేసి ఒక్క రోజు రెండు రోజు నడిపించి ఆఫ్ చేశారు.80నుండి 120రోజుల పాటు నీటిని లిఫ్ట్. చేసుకునే అవకాశం మనకు ఉన్నది లిఫ్ట్ చేయకుండా ఎన్డీఎస్ఏ సాకు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకుండా తమాషా చేస్తోంది. రాష్ట్రంలో రైతులు సాగుకు,త్రాగుకు నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతుంటే వీళ్ళు ఏం చేస్తున్నారు. దద్దమ్మ కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నట్లు రిటైర్డ్ ఇంజనీర్ లను అవమానకరమైన మాటలు మాట్లాడుతాడనీ అన్నారు రానున్న రోజుల్లో హైద్రాబాద్ లో త్రాగు నీటి సమస్య వస్తె ప్రజలే నిన్ను నివు కోరుకున్న ట్రీట్మెంట్ ఇస్తారు. అనీ హైద్రాబాద్ ప్రజలు చాలా తెలివైన వారునీ తమ్ముడు 9తరగతి చదివి ఇప్పుడ స్వచ్ బయో కు చైర్మన్ అవుతాడనీ తెలిపారు అల్లుడికి మెడికవర్ హాస్పిటల్.....ఇంకో తమ్ముడు కు ఇంకో కంపెనీ.నీ మనవడికి ఫుట్ బాల్ ఇస్తామని మెస్సి ఇక్కడకు తెప్పిస్తివి.నీ అన్న తిరుపతి రెడ్డి ఏం పదవి లేకున్న కొడంగల్ లో కలెక్టర్ సైతం సెల్యూట్ చేస్తాడనీ కేసీఆర్ పెట్టిన ఎస్టిపి ల ద్వారా గ్రీన్ వాటర్ సప్లై చేస్తున్నారు.అది కేసీఆర్ ఘనతనే. అని కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తాం అంటున్నావ్ నీతో సాధ్యం కాదు.దేశంలో అనేక రాష్ట్రంలో డ్యామ్ లు కొట్టుకుపోయి అక్కడకు ఎన్డీఎస్ఏ పోదు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వదు ముందస్తు ప్రణాళికలు లేకుండా ఉంటే నష్టం వస్తుంది అని ముందే ప్లాన్ చేశాం .యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను కూడా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కేసీఆర్ ఆలోచన చేశారు.నీ భాషను సరిచేసుకోవాలి అని మేము కోరుతున్నాం అని పేర్కొన్నారు జైపాల్ రెడ్డి పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలని పేపర్ లో చూస్తున్నాం.జైపాల్ రెడ్డి పేరు తీస్తే ఆయన ఎంత కోపం ఉండేనో అందరికీ తెలుసు. అని తిరుపతి రెడ్డి ఏం పదవి ఉన్నది అని కలెక్టర్, ఆర్డీఓ లు రావాలి నిండు సభలో రెవెన్యూ మంత్రి పచ్చి అబద్ధాలను మాట్లాడాడు.టీమ్స్ హాస్పిటల్ నిర్మించడానికి వచ్చినప్పుడు మా ముఖ్యమంత్రి కేసీఆర్ ను నేను రిక్వెస్ట్ చేశాను....ఒక్క రిజర్వాయర్,కావాలి..పార్క్ కావాలి....పోలీస్ స్టేషన్ కావాలి అని అడిగాను.వెంటనే జీవో ఇచ్చారు ....అప్పుడు కానీ ఈ ప్రభుత్వం వచ్చాక జీవో రద్దు చేశారు. అని తెలిపారు ...మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.పది ఏండ్ల ప్రభుత్వం లోపల కేసీఆర్ హయంలో ఏం చేయలేదని అంటున్నాడు రేవంత్ రెడ్డి. అని నేను మూడు ఏండ్లలో అన్ని చేశాను అంటున్నాడుపది ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉండే....ఇప్పుడు మూడు ఎండల్లో తెలంగాణ ఎట్ల ఉన్నది ఒక్కసారి చూస్కో అని అన్నారు మేము అప్పుడు టిడిపి లో ఉన్నాం అనాడు కాలిపోయిన మోటర్లు అసెంబ్లీ ముందు తెచ్చి ధర్నా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంత ఘోరంగా ఇబ్బందులు పడ్డారు.అప్పుడు ఇదే రేవంత్ రెడ్డి ధర్నాలో కూసున్నారు గుర్తు చేశారు ఎస్సార్ ఎస్పీ కాలువ పూర్తి అయిన తర్వాత 5;6జిల్లాలోకి నీళ్ళు రావాలి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, మహారాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది కానీ చుక్క నీళ్లు రాలేదు.అప్పుడు మేము పెద్ద ఎత్తున ఆందోళన చేశాం.ఢిల్లీలో కూడా పెద్ద ఎత్తున ధర్నాలు చేశాం. అనీ పేర్కొన్నారు బాబ్లీ ప్రాజెక్టు కోసం ధర్నాలు చేస్తే రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నాడు.మేము చివరికి సుప్రీం కోర్టు కు కూడా వెళ్లడం జరిగింది.నాడు కేసీఆర్ హయంలో ఎక్కడ కూడా కరువు మండలాలు లేవు....అప్పుడు వరద నష్టం ఉండే.....ఇప్పుడు కరవు నష్టం అంటున్నారనీ దేవాదుల ప్రాజెక్టు వద్ద నీటిని ఎత్తిపోసి నీళ్లు ఇచ్చాం. అనీ ఆరోజు రాత్రి మేడిగడ్డ దగ్గర బాంబు పేలింది అని అక్కడ రైతులు అంటున్నారు.ఏదో కుట్ర జరిగినది అని అంటున్నారు.దేవాదుల ప్రాజెక్టు దగ్గర ఇప్పుడు కూడా టు టీఎంసీల నీరు ఉన్నదనీ అన్నారు రాష్ట్రంలో కరువు తెచ్చింది నివు...కరోనా సమయంలో అన్ని రాష్ట్రాలు,దేశాలు చేతులెత్తేశాయి.కానీ కేసీఆర్ అధైర్య పడకుండా దైర్యం చెప్పారు.ప్రతి ఒకరిని కాపాడుకుంటాను అని కేసీఆర్ చెప్పారు.ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం నాకు సంబంధం లేదు అని చేతులు ఎత్తేశాడనీ చంద్రబాబు నాయుడు అనేక సందర్భాల్లో అన్నారు కరువు వచ్చిన తెలంగాణకు ఇబ్బంది లేదని అన్నారు.తెలంగాణలో భూముల రెట్లు పెరిగాయి అన్నారు.ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు మిషన్ భగీరథ పథకం ఇక్కడ అమలు చేసిన తర్వాత ఆ పథకం కేంద్రం అమలు చేసిందన్నారు దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఇస్తే పాలకుర్తి నీ ఎందుకు కరువు మండలంగా ప్రకటించావు.కరెంట్ పరిస్థితి ఏంటి....అప్పుడు 24గంటల కరెంట్ ఇచ్చారు ఇక్కడ కాదు మాట్లాడాల్సింది ఊర్లోకి వెళ్ళి పోలీస్ లు లేకుండా రా పోదాం ప్రజలను అడుగుదాం. పెన్షన్ లు ఎక్కడ పోయాయి..మహిళలకు ఫ్రీ బస్ అన్నావ్ మగవారికి డబుల్ ఛార్జీలు చేశావు.నేను రాజకీయంగా ఎప్పటి నుండో ఉన్నా మా నాన్న రాజకీయ నాయకుడు...నివు ఏంటి ప్రింటింగ్ ప్రెస్ నడిపించే వాడివి. అని గుర్తు చేశారుగోడల మీద రాసేవాడివి.....అది కూడా రెంట్ కట్టకపోతే ఓనర్ నోటీస్ ఇచ్చాడు బ్రోకర్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారు..ఇంకా మోసపోరు అని పేర్కొన్నారు మా నాయకులను అనడం ఏంటి.....నేను 7సార్లు గెలిచాను.నివు ఏంటి....గడుపు వస్తె గెలుస్తావు నీ గురించి అంత తెల్సు.డబ్బు అంత కొడంగల్ లో పెడుతున్నావ్ అక్కడ కూడా నిన్ను చి కొడుతున్నారు అని తెలిపారు నేను రైతు కుటుంబంలో పుట్టాను...వరంగల్ జిల్లా ప్రజలు నన్ను ఆదరిస్తారు అని నివు బద్మాష్ వీ....దొంగ సర్టిఫికెట్ లు దొంగ పనులు.మేడిగడ్డ ను రిపేర్ చేసేందుకు మూడు నెలల్లో చేసి చూపెడుతాం అన్నారు హరీష్ రావు ఎందుకు అప్పజెప్పడం లేదు ఇప్పటికైన రాష్ట్రం బాగు చెయ్యి అని పేర్కొన్నారురియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.నీళ్ళు ఇవ్వు అన్ని మండలాలను ప్రకటించి ఆర్థిక సాయం చెయ్యి.విత్తనాలు కొంటే డిక్లరేషన్ ఇవ్వాలని అంట...మాకు ఏం సంబంధం లేదని ఇదెక్కడి పరిస్థితి. అనిగడ్డం గురించి మాట్లాడతారా.....ఎవరికి నష్టం వచ్చినప్పుడు వాళ్ళు పెంచుతారు తీసేస్తారు ..నేను కూడా ముప్పై ఏండ్లు పెంచాను మొన్న ఆరు ఏండ్లు తీసేసాను...ఇప్పుడు మళ్ళీ పెంచుతున్నాను.కరువులో ఆ బరాజ్ లు మనకు పని చేస్తాయి. అని అన్నారు

యాదవుల ఐక్యతకు చిహ్నం సదర్ సమ్మేళనం

సనత్ నగర్ నవంబర్ 9 జన తెలంగాణ



యాదవుల ఐక్యతకు చిహ్నం సదర్ సమ్మేళనం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం రాత్రి ఖైరతాబాద్, ఎల్లారెడ్డి గూడ లలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి మరుసటి రోజు యాదవుల ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో మాత్రమే నిర్వహించే ఈ సదర్ సమ్మేళనాన్ని రాష్ట్రంలో ని అనేక ప్రాంతాలు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు.

తమ్మిడికుంట ప్రారంభోత్సవ ఏర్పాట్లను..

- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్

- ఈ నెల 11న సీఎం చేతుల మీదుగా చెరువు ప్రారంభం

- వేదిక, పార్కింగ్, సీటింగ్, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల పరిశీలన

- హైడ్రా కమిషనర్‌తో పాటు సైబరాబాద్ సీపీ, డీసీపీ, ఇతర ఉన్నతాధికారుల పర్యటన

హైదరాబాద్, నవంబర్ 09: జనతెలంగాణ

మాదాపూర్‌లోని శిల్పారామం ఎదురుగా హైడ్రా పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవ ఏర్పాట్లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం పరిశీలించారు. ఈ నెల 11న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా చెరువును ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ప్రారంభోత్సవ వేదిక ఏర్పాటు, ప్రముఖులు, ప్రజల కోసం కేటాయించిన సీటింగ్ ప్రాంతాలు, వాహనాల పార్కింగ్, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ గారు, డీసీపీ రితిరాజ్ గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులు నిర్ణయించారు. చెరువు అభివృద్ధి చేసిన తీరుతో పాటు సమకూర్చిన సౌకర్యాలను చెరువు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన విమోస్ టెక్నోక్రాట్స్ అధినేత యూనస్ పర్వేజ్ గారు అధికారులకు వివరించారు.

ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమ

హైదరాబాద్ నవంబర్ తొమ్మిది జన్మ తెలంగాణ

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో, సోమవారం రోజున కింది అధికారుల సమక్షంలో 'ప్రజావాణి' ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది:

అదనపు కమిషనర్ (పరిపాలన), జీహెచ్ఎంసీ

అదనపు కమిషనర్ (ఆరోగ్యం మరియు పారిశుధ్యం), జీహెచ్ఎంసీ

చీఫ్ సిటీ ప్లానర్, జీహెచ్ఎంసీ

చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, జీహెచ్ఎంసీ

సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), జీహెచ్ఎంసీ

అదనపు చీఫ్ సిటీ ప్లానర్లు, జీహెచ్ఎంసీ

ఎస్టేట్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ

పర్సనల్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ

ఎగ్జిక్యూటివ

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 10, 2026

వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేసిన 2 నూతన అంబులెన్సులను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్, ఆర్.ఎం.ఓ. శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాణేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డిఎంఎఫ్) నిధుల నుంచి వైద్య రంగానికి 9 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన వైద్య పరికరాలకు మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. వెంటిలేటర్ల కొరతను అధిగమించేందుకు 10కి పైగా నూతన వెంటిలేటర్లను కొనుగోలు చేయడం జరిగిందని, మాతా శిశు ఆసుపత్రి కోసం 4, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కోసం 6 చొప్పున మొత్తం 10 వెంటిలేటర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 4 కోట్ల రూపాయలకు పైగా విలువైన వైద్య పరికరాల కొనుగోలు పూర్తయిందని, అదనంగా 4.2 కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా, త్వరలోనే మరిన్ని ఆధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు మెరుగైన శస్త్రచికిత్స సేవలు అందించేందుకు సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో 2 ల్యాపరోస్కోపీ యూనిట్లను కొనుగోలు చేయడం జరుగుతుందని, వీటి ద్వారా తక్కువ రక్తస్రావంతో శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. హెచ్ఐవి, హెపటైటిస్-బి వంటి హైరిస్క్ రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు మాతా శిశు ఆసుపత్రిలో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన నిధులు ఇప్పటికే మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలు, శస్త్రచికిత్స సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయవలసిన పరిస్థితులు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో రోజుకు సుమారు 1 వేయి 700 నుంచి 2 వేల మంది వరకు అవుట్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారని, ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయిన అనంతరం ఆసుపత్రిలో మొత్తం పడకల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కొత్త ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు సాధారణ ఆక్సిజన్ సిలిండర్లపై ఆధారపడకుండా లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ట్రామా కేర్, క్రిటికల్ కేర్, ఐసియూ, మాతా శిశు వైద్య సేవలు, సాధారణ శస్త్రచికిత్సలు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్ తదితర అన్ని రకాల వైద్య సదుపాయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు పి.ఎం. రాహత్ పథకం అమలులో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగానికి అందిస్తున్న సహకారంతో ఇద్దరు న్యూరాలజిస్టులు, ఒక యూరాలజిస్టు నియామకం జరిగిందని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు 15 పి.జి. సీట్లు మంజూరయ్యాయని, గైనకాలజీ, పిడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలలో వైద్య విద్యార్థులకు పి.జి. విద్యనభ్యసించే అవకాశం కలిగిందని తెలిపారు. వచ్చే ఏడాది సర్జరీ, అనస్థీషియా తదితర విభాగాలలో పి.జి. సీట్లు, భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ కోర్సులు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కార్డియాలజిస్టు నియామకంతో పాటు క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. లక్షెట్టిపేట ఆసుపత్రిలో ప్రస్తుతం రోజుకు కనీసం 300 మంది నుంచి 500 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారని, సీజన్‌లో రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. వైద్య కళాశాల, ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి జనవరి 26, 2027వ తేదీ నాటికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసి కొత్త భవనంలో వైద్య సేవలు ప్రారంభించే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ ప్రజలకు అత్యంత అవసరమైన రంగాలు వైద్యం, విద్య అని, ఈ రంగాలలో ప్రభుత్వ సేవలను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది పరిమిత వనరులతోనూ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు మరో 2, 3 నెలలలో పూర్తయితే ప్రస్తుతం ఉన్న సమస్యలలో దాదాపు 50 శాతం పరిష్కారమవుతాయని తెలిపారు. క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు చేసి, కార్డియాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధులకు జిల్లాలోనే మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లో లభించే ఆధునిక వైద్య సదుపాయాలను ఇక్కడే అందుబాటులోకి తీసుకువచ్చి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్స్ వారు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో పని చేయాలని, రోగులను అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తూ, కమీషన్ల కోసం ప్రయత్నించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. అంబులెన్స్ సేవల నిర్వహణ, వివిధ మండలాల నుంచి ఆసుపత్రులకు రోగులను తరలించే దూరాలు, ఛార్జీలపై రాబోయే 10 రోజులలో సంబంధిత అధికారులతో సమావేశమై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి 2 అంబులెన్సులను అందించడం జరిగిందని, అంతర్ జిల్లా రోగుల తరలింపుతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన ప్రారంభోత్సవాన్ని జనవరి 26వ తేదీన నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత విస్తరించి జిల్లాను వైద్య రంగంలో ఆదర్శంగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సంబంధిత

హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు ఉదయ బాబు చైర్మన్ మంద భిక్షం బెంజిమెన్ ఆధ్వర్యంలోఅన్ని మండలాలలో కేంద్రాలలో క్రైస్తవులకు స్మశాన వాటికలను కేటాయించాలి



హుజూర్నగర్ రెవెన్యూ డివిజన్ అధికారి గారికి నమస్కరించి హుజూర్నగర్ నియోజకవర్గంలోని క్రైస్తవుల మేము హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో గౌరవనీయులు మన ప్రియతమ నాయకులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రివర్యులు సహాయ సహకారాలతో 70 లక్షలతో స్మశాన వాటిక కేటాయించి అభివృద్ధి చేసినందుకు మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అలాగే మన నియోజకవర్గంలోని క్రైస్తవులు చనిపోతే ఖననం చేయించుటకు రోడ్డు పక్కనే దయానీయమైన పరిస్థితులను ఖననం చేసుకుంటు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నాము కావున మంత్రి వర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహాయ సహకారాలతో మిగిలిన గరిడేపల్లి మఠంపల్లి మేళ్లచెరువు చింతలపాలెం మండలాలలో ప్రభుత్వ భూమి కేటాయించి మాకు స్మశాన స్థలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సతీష్ మంద బెంజిమెన్ బిక్ష ం చైర్మన్ పాస్టర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

అనుమతిలేని ఇటుక బట్టీలపై చట్టపరమైన చర్యలు: తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి.

- అనుమతి పత్రాలు సమర్పించాలని నిర్వాహకులకు ఆదేశాలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టించుకోని ఇటుక బట్టీల వ్యవహారంపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఇటుక బట్టీల నిర్వహణ ప్రాంతాలను తహసిల్దార్ పరిశీలించారు. బట్టీల నిర్వాహకుల నుంచి వివరాలు సేకరించడంతో పాటు, వాటి నిర్వహణకు సంబంధించిన అనుమతి పత్రాలను సమర్పించాలని ఆదేశించారు.ఏడూళ్ల బయ్యారం కేంద్రంగా మండల పరిధిలో పలు ఇటుక బట్టీలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారనే సమాచారంపై స్పందించిన రెవెన్యూ అధికారులు బట్టీలకు సంబంధించిన అనుమతులు, నిర్వహణకు అవసరమైన ధ్రువపత్రాలపై ఆరా తీస్తున్నారు. నిర్ణీత గడువులోగా పత్రాలు సమర్పించాలని నిర్వాహకులకు స్పష్టం చేసినట్లు తెలిసింది.

- అధికారుల తదుపరి చర్యలపై ఉత్కంఠ.

అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనతో ఇటుక బట్టీల నిర్వాహకుల్లో చర్చ మొదలైంది. కేవలం పత్రాలు అడిగి వదిలేస్తారా? లేక నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బట్టీలపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటారా? అన్నది ఇప్పుడు మండల ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేని బట్టీలపై విచారణ జరిపి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికార యంత్రాంగం కదలడంతో, ఇకనైనా అక్రమ ఇటుక బట్టీల వ్యవహారానికి అడ్డుకట్ట పడుతుందా? అన్నది వేచి చూడాలి.

మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.



పినపాక ప్రాంతంలో నూతనంగా అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏ ఈ వేణుగోపాల్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పినపాక ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, హైస్కూల్, బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనుల కారణంగా ఈ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పినపాక అధికారి జి. వేణుగోపాల్ వెల్లడించారు. కావున సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన దొమ్మటి సువర్ణ, దొమ్మటి అర్జున్ లు తాము 2015లో భూమి క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డి.డి. తీశామని, ఇట్టి మొత్తాన్ని 2022లో ప్రభుత్వం అమలు చేసిన జి.ఓ.59 కు బదలాయించి తమ భూమిని క్రమబద్ధీకరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం సంపత్ జాతీయ రహదారి 63 విస్తరణలో తన భూమి, గదులు పోతున్నాయని, పరిహారంతో పాటు భూమిని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తాటిపర్తి రమాదేవి గ్రామంలోని ఇండ్లను క్షేత్రస్థాయిలో విచారించి ఇంటి పన్ను నిబంధనల ప్రకారం విధించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జనసేన పార్టీ ప్రతినిధులు ఆవుల సాగర్ జిల్లాలోని మందమర్రి - లంబడితండా మార్గంలో గల పెద్దవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గుడెల్లి యశోద తమ తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూములకు ఉమ్మడి వారసులుగా ఉన్నామని, తమకు తెలియకుండా ఉమ్మడి భూముల క్రయవిక్రయాలు జరుపకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మంత్రి సురేఖ ప్రభుత్వం ఉత్తర్వులు 59 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ కొరకు చేసుకున్న దరఖాస్తును పరిశీలించి క్రమబద్ధీకరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కార చర్యలు వేగవంతం చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చలో నల్లగొండను జయప్రదం చేయాలి : అన్నవరపు కనకయ్య.



అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత కిసాన్ సభ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో నల్లగొండ ప్రచార కార్యక్రమంలో ఆయన పినపాక మండలం, సీతారాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.2026 నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై అనేక పోరాటాలకు పురిటిగడ్డగా నిలిచిన నల్లగొండలో జరిగే ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందించాలని, అర్హులైన రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పంటల బీమా అందించాలని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని, చలో నల్లగొండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, బోటుగూడెం సర్పంచ్ నూప బాపనమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేయి స్తంభాల ఆలయంలో రేపటి నుంచి కార్తీక మాసోత్సవాలు

•నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లక్ష దీపోత్సవం



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో పరాభవ నామ సంవత్సర కార్తీక మాసోత్సవాలు నవంబర్ 10 మంగళవారం నుంచి డిసెంబర్ 8 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి. అనిల్ కుమార్ తెలిపారు.ఉత్సవాల సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం ప్రముఖుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించనున్నారు.భక్తులు దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు.ఈ నెల రోజుల పాటు కార్తీక పౌర్ణమి వేడుకలు, సామూహిక రుద్రాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష దీపోత్సవం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నారు. ప్రతి సోమవారం కార్తీక పురాణ ప్రవచనాలతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ఏర్పాటు చేయనున్నారు.

ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారికి రుద్రాభిషేకాలు, ధాత్రి నారాయణ కళ్యాణోత్సవం, రుద్రేశ్వరి సమేత రుద్రేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని అభిషేకాదులు నిర్వహించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈఓ డి. అనిల్ కుమార్ కోరారు.

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు ఓర్సు ముత్యాలు



మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం వడ్డెర గూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు,యువ నాయకులు ఓర్సు ముత్యాలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి తో ఆత్మీయంగా మాట్లాడి పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.బిఆర్ఎస్ పార్టీ యువత మరింత చురుకుగా పనిచేయాలని,పార్టీ అధినేత కెసిఆర్ నాయకత్వంలో పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషిచేసి బిఆర్ఎస్ జెండా ఎగరేయాలని జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి కిషన్, గృహ నిర్మాణ శాఖ పి.డి. బన్సీలాల్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లతో ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని, అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని వేగవంతం చేయాలని తెలిపారు. 2వ విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించాలని, సంబంధిత ప్రజాప్రతినిధుల నుంచి వివరాలు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అనంతరం అర్హులైన పేదలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. ఇండ్లు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలు సేకరించి, పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, అనర్హుల స్థానంలో అర్హులైన పేదలను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. హౌసింగ్ ఏఈలు ప్రతి ఇంటి నిర్మాణాన్ని దశల వారీగా ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, పూర్తయిన ఇళ్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నిర్మాణాల పురోగతిని స్పష్టంగా చూపించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు జాబ్ కార్డుల వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక, సిమెంట్ తదితర నిర్మాణ సామగ్రి, సదుపాయాలు అందుబాటులో ఉన్నందున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ఆశించిన పురోగతి సాధించాలని తెలిపారు.

చేయూత పింఛన్ల పంపిణీ సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, ఈ నెల 12వ తేదీలోగా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, 12 నుంచి 18వ తేదీ వరకు సంబంధిత ప్రజాప్రతినిధుల సమక్షంలో పింఛన్ల మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని తెలిపారు. అర్హులైన పింఛనుదారుల ఖాతాలలో ఈ నెల 19వ తేదీన నగదు జమ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతాలలో రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వరి సాగును తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని, సాగునీటి చెరువులు, కాలువలలో పూడికతీత పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పశువులకు అవసరమైన పశుగ్రాసం, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ తమ పనితీరును మెరుగుపరచుకోవాలని, సరైన కొలతల పుస్తకం (ఎం.బి.) నమోదు చేయకుండా బిల్లులు సమర్పించినా, చెల్లింపులు చేసినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ నిర్వహించి గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పనుల పురోగతి, పెండింగ్ సమస్యలపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా, అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు

బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి గోదావరి హారతి సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.









ఇందిరమ్మ ఇళ్ళు, సబ్సిడీ రేటుకు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్స్ విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు, ప్రత్యేకించి నేటి నుండి లక్షలాదిమందికి, ప్రత్యేకించి మహిళలకు నూతనంగా ఆసరా పింఛన్లు అమలు చేస్తున్న. తెలంగాణ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పేరుతో చేయూతనిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్, కార్యదర్శి రామాచార్యులు తెలిపారు.

ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, సకల జన సంక్షేమం కోసం దివ్య క్షేత్రం భద్రాద్రిలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం దీపావళి పండుగ కావడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం కావడంతో ముఖ్యమంత్రి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి, మహాలక్ష్మి దేవికి, గోదావరి మాతకు ప్రత్యేక పూజలు జరిపినట్లు పురోహితులు తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు, మరియు శుభాశీస్సులు తెలియజేస్తున్నట్లు, భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు తెలిపారు.

సర్వేజనా సుఖినోభవంతు.

తుంగపాడు మోడల్ స్కూల్ నిధుల దుర్వినియోగంపై ఆర్డీవోకి ఫిర్యాదు..



తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ మిర్యాలగూడ మండలం తుంగపాడు మోడల్ స్కూల్ నిధుల దుర్వినియోగం అలాగే అవకతవకలపై ఆర్డిఓకి ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు,అనంతరం మాట్లాడుతూ కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి సంబంధించిన ఖర్చులు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహణ కోసం ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పాఠశాలకు ఆహ్వానించి ఆయన బ్యాంకు ఖాతాలో రూ.5,000 జమ చేసారని అదేవిధంగా ఒక రిటైర్డ్ ప్రిన్సిపాల్ బ్యాంకు ఖాతాలో కూడా రూ.5,000 జమ చేసినట్లు సమాచారం ఉందని అన్నారు,పాఠశాలతో ప్రత్యక్ష సంబంధం లేని ఒక పాస్టర్ బ్యాంకు ఖాతాలో కూడా డబ్బులు జమ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని ఈ చెల్లింపులు ఏ ప్రాతిపదికన చేశారని వాటికి సంబంధించి అధికారిక అనుమతులు,బిల్లులు,వోచర్లు ఉన్నాయా అని అదే విదంగా మోడల్ స్కూల్ లో అనేక అంశాలపై విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నామని

వివిధ వ్యక్తుల పేర్లపై బిల్లులు సమర్పించినట్లు ఆరోపణలు ఉన్నాయని లెక్చరర్స్ పేరుతో బిల్లులు తయారు చేసినట్లు అన్నారు,అదేవిధంగా ఇద్దరు ఉపాధ్యాయుల సతీమణుల పేరుతో ఎస్టీ నిధులకు సంబంధించిన బిల్లులు సమర్పించారని ఈ వ్యక్తుల పేర్లతో సమర్పించిన బిల్లుల వివరాలు వారి వెండర్ నమోదు వాస్తవంగా వస్తువులు లేదా సేవలు సరఫరా చేసిన ఆధారాలు చెల్లింపుల వివరాలను పరిశీలించాలని ఒక బుక్ స్టాల్ పేరుతో అధిక సంఖ్యలో బిల్లులు సమర్పించినట్లు అన్నారు,ఈ బిల్లుల ద్వారా ఏయే వస్తువులు కొనుగోలు చేసారో వాటిని పాఠశాలకు వాస్తవంగా సరఫరా చేశారా సంబంధిత స్టాక్ రిజిస్టర్లలో నమోదు చేశారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు.

ఘనవిజయం చేకూర్చిన వాటర్లకు ధన్యవాదాలు

•సీతారాంపురం సౌత్ ఎంపీటీసీ చెరుకూరి స్రవంతి





పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారాంపురం సౌత్ గ్రామ ఎంపీటీసీ స్థానాలకి జరిగిన ప్రతిష్టాత్మకంగా ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన చెరుకూరి ప్రసాదరాజు సతీమణి చెరుకూరి స్రవంతి విజయం సాధించడం పట్ల సీతారాంపురం సౌత్ గ్రామం చెరుకూరి నరసింహారాజు స్వగృహంలో శుభాకాంక్షలు సందడి గత మూడు రోజుల నుండి కొనసాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు సారధ్యంలో పోటీ చేసిన చెరుకూరి ప్రసాదరాజు సతీమణి స్రవంతి విజయం సాధించడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఎంపీటీసీగా గెలుపొందిన చెరుకూరి స్రవంతినీ కలసి శుభాకాంక్షలు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు కొనసాగుతున్నాయి. సోమవారం సీతారాంపురం సౌత్ గ్రామం పిల్లి వారి పేటకు చెందిన గ్రామస్తులు మేడిది సంపత్ కుమార్, పిల్లి రఘు శాంతి, జోజుల సుశీల, దొండపాటి అమల, పిల్లి బేబీ సరోజిని, పట్టా భాగ్యలక్ష్మి మరి కొంతమంది పెద్దలు అభిమానులు ప్రత్యేక ఆటోలో ఎంపీటీసీ చెరుకూరి స్రవంతి స్వగృహానికి వచ్చి పూలదండలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి ప్రార్థన జరిపి అభినందించారు. ఎంపీటీసీ పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు అతివేగంగా నిర్వహించి ఎంపిటిసి అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు కోరారు. సీతారాంపురం సౌత్ ఎంపీటీసీ సభ్యురాలు చెరుకూరి స్రవంతి మాట్లాడుతూ నరసాపురం మండలం సీతారాంపురం సౌత్ గ్రామంలో ఎంపీటీసీ స్థానానికి జరిగిన ప్రతిష్టాత్మకంగా ఎన్నికలలో గెలిపించిన ఓటర్లకు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు మరియు తమ విజయానికి సహకరించిన సీతారాంపురం సౌత్ గ్రామ పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత వేగంగా అమలు పరిచి ప్రజలకు విశిష్టమైన సేవలు అందించేందుకు తమ శక్తి వంచన లేకుండా పని చేస్తానని ప్రకటించారు. అలాగే భీమవరం నియోజవర్గం వెంప గ్రామము నుండి చెరుకూరి ప్రసాదరాజు అభిమానులు పెద్ద ఎత్తున ప్రత్యేక వాహనంలో తరలివచ్చి నూతనముగా ఎంపీటీసీ సభ్యురాలుగా ఎంపికైన చెరుకూరి స్రవంతిని కలిసి "శుభాకాంక్షలు" తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో నరసాపురం మొగల్తూరు మండలాల్లో ఏ ఎంపీటీసీ సభ్యునికి జరగని విధముగా ఇక్కడ ఎంపీటీసీ సభ్యురాలుగా ఎంపికైన చెరుకూరి స్రవంతి ఇంటి నందు మూడు రోజుల నుండి శుభాకాంక్షల చెబుతూ

నూతన ఎస్సై రఘును, సి ఐ వెంకటేశ్వరరావును సన్మానించిన సర్పంచ్ అరిగేల అలివేలు.





పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రఘును, సిఐ వెంకటేశ్వరరావును పినపాక గ్రామ సర్పంచ్ అరిగేల అలివేలు, స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై , సి ఐ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.అలాగే ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలు, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీస్ శాఖకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై రఘు బాధ్యతల నిర్వహణలో విజయవంతం కావాలని సర్పంచ్ అరిగేల అలివేలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల స్వతంత్ర రెడ్డి, వార్డు మెంబర్ సోంబోయిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది.. అభివృద్ధికే ఓటు

•ద్వారకాతిరుమల మండలంలో కూటమి జయభేరి

•20కి 19 ఎంపీటీసీలు కైవసం

•8,590 మెజారిటీతో జడ్పీటీసీగా కరటూరి సత్య శ్రావణి విజయం





ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అపూర్వ విజయం సాధించింది. మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు గాను 19 స్థానాలను కూటమి కైవసం చేసుకుని తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. ఇందులో టీడీపీ 16, జనసేన 2, బీజేపీ 1 స్థానంలో గెలుపొందగా, వైఎస్సార్‌సీపీకి కేవలం ఒక్క స్థానం మాత్రమే దక్కింది.మండల జడ్పీటీసీ స్థానంలో కూటమి బలపరిచిన అభ్యర్థి కరటూరి సత్య శ్రావణి 8,590 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఫలితాలు వెలువడగానే కూటమి శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సవం జరుపుకున్నారు.

విజేతలు వీరే...

ద్వారకాతిరుమల 1 నుంచి పాకనాటి శేషుబాబు (751), ద్వారకాతిరుమల 2 నుంచి అందుగుల రాములు (333), చెలికనివారిపోతేపల్లి నుంచి సూరనేని మంజుల (435 మెజారిటీ), దొరసానిపాడు నుంచి ప్రశాంతి లక్కబత్తుల (97),గుండుగొలనుకుంట నుంచి యేపూరి పావని (459), పంగిడిగూడెం 1 నుంచి మద్దాల వీర వెంకట సుబ్బారావు (570), పంగిడిగూడెం 2 నుంచి పిల్లెల్లి వీరమ్మ (552), మంచిరాజుల నాగులపల్లి నుంచి నందమూరి శ్రీ త్రినాథ సుబ్బారావు (900), గున్నంపల్లి నుంచి గంజి కాశీ విశ్వనాథం (289), నారాయణపురం నుంచి కేతా విష్ణు కుమారి (1397), తిరుమలంపాలెం 1 నుంచి వడ్లమూడి హేమలత (ఏకగ్రీవం), తిరుమలంపాలెం 2 నుంచి చిలుకూరి సుబ్బారావు (76), తిమ్మాపురం నుంచి మల్లాది మల్లేశ్వరి (277), జూజులకుంట నుంచి మానుకొండ నరసింహం (250), కొమ్మర నుంచి గోతూరి సుగుణి (129), రామసింగవరం నుంచి కలసాని జగదీశ్వరి (651) టీడీపీ తరపున విజయం సాధించారు.పోతుగుచ్చివారి కన్నాపురం నుంచి పాము భోగేశ్వరరావు (457), గవర్నమెంట్ కొత్తపల్లి నుంచి తోటకూర తులసి (40) జనసేన తరపున, ఇడుగుల సాగం వంతు రాఘవపురం నుంచి బొడపాటి లిల్లీ పుష్ప (30) బీజేపీ తరపున గెలుపొందారు. రామన్నగూడెం నుంచి నార్ని నాగేశ్వరరావు (174) వైఎస్సార్‌సీపీ తరపున విజయం సాధించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. ఈ విజయం మండల ప్రజలందరి విజయమని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని అన్నారు. విజయం కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువతకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

మాచర్ల కోర్టులో ఘనంగా లీగల్ సర్వీసెస్ డే

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ డే కార్యక్రమం నిర్వహణ
ప్రతి పౌరుడికి న్యాయం పొందే హక్కు ఉంది -- న్యాయమూర్తి శ్రీరామ్ శ్రీనివాస్ కళ్యాణ్



మాచర్ల పట్టణంలోని స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొని చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీరామ్ శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడికి సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా న్యాయం పొందే హక్కు ఉందని తెలిపారు. న్యాయం అందరికీ సమానంగా అందించడమే న్యాయ సేవాధికార చట్టం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌ల నిర్వహణ, వాటి ద్వారా కేసుల పరిష్కార విధానం, ప్రజలకు అందించే ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు.అదనపు సివిల్ జడ్జి పి. ప్రశాంత్ మాట్లాడుతూ, వివిధ చట్టాలు, వాటి అమలు విధానాలపై అవగాహన కల్పించారు. రానున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు పరస్పర సహకారంతో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. రమేష్ బాబు, ఎస్.కె. గౌస్ పాషా, సీనియర్ న్యాయవాది చలమకూరి నాగిరెడ్డి, జి. శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, పేర్ల వెంకటేశ్వర్లు, ఏ.ఉదయ్ కుమార్ రెడ్డి, పి.అనిల్ కుమార్, భీమా నరసింహారావు, టౌన్ ఎస్ఐ జి.జ్యోతి, డి.భూలక్ష్మి తదితర న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 10, 2026

నరసాపురంలో కూటమి క్లీన్ స్వీప్ ప్రజల నమ్మకానికి నిదర్శనం.. తుఫాన్ బాధితులకు ప్రతి పైసా పరిహారం అందిస్తాం: ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్

- రాజకీయ వివక్ష లేకుండా 36 వార్డులు, ప్రతి గ్రామాన్నీ ఆదర్శంగా తీర్చిదిద్దుతాం -- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్
- అభివృద్ధికి పట్టం కట్టిన నరసాపురం ప్రజానీకం.. 'అర్నబ్' తుఫాన్ నష్టం నుంచి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో ఆదుకుంటాం: ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్
- మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో కూటమి విజయదుందుభి.. పంచాయతీ ఎన్నికల్లోనూ అదే స్ఫూర్తిని కొనసాగించాలి: ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్
- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పాలన.. నరసాపురం డంపింగ్ యార్డ్, శానిటేషన్ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





నరసాపురం నరసాపురం నియోజకవర్గ ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన ఘనవిజయాన్ని కొనసాగిస్తూ, తాజాగా జరిగిన మున్సిపల్ మరియు స్థానిక సంస్థల (జడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి తిరుగులేని మెజారిటీని కట్టబెట్టారని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు. నేడు నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తూ, మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడిన ముఖ్యాంశాలు మున్సిపాలిటీ మరియు మండల పరిషత్ ఎన్నికల్లో కూటమి ఘనవిజయం. నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన కొత్తపల్లి శైలజ పట్టణ ప్రజలు 18 వేలకు పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీని అందించారు. మున్సిపాలిటీలోని మొత్తం 36 వార్డులలో కూటమి ధర్మం ప్రకారం జనసేన 17 వార్డుల్లో పోటీ చేసి 15 వార్డులు, తెలుగుదేశం పార్టీ 17 వార్డుల్లో పోటీ చేసి 15 వార్డులు, బీజేపీ 2 వార్డుల్లో పోటీ చేసి 1 వార్డు గెలుచుకుని.. మొత్తం 31 వార్డులలో కూటమి విజయదుందుభి మోగించింది. ప్రత్యేకంగా పట్టణంలోని 5 ఎస్సీ వార్డులను (18, 22, 24, 33, 34 వార్డులు) కూటమి కైవసం చేసుకోవడం శుభపరిణామం. నరసాపురం మండల జడ్పీటీసీగా అద్దాల శ్రీసత్య 9 వేలకు పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, నరసాపురం ఎంపీపీగా కొల్లాటి ఉషారాణి మొగల్తూరు జడ్పీటీసీ, ఎంపీపీ మరియు ఎంపీటీసీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ నెల 23న మున్సిపల్ ప్రమాణ స్వీకారం మరియు వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది.

గత వైఎస్సార్సీపీ పాలనలో కేవలం తమ పార్టీ కౌన్సిలర్లు ఉన్న వార్డులకే పరిమితమైన తీరుకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం మొత్తం 36 వార్డులను సమాన దృష్టితో అభివృద్ధి చేస్తుంది. కూటమి కౌన్సిలర్లు లేని 5 వార్డుల్లో ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను నియమించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం. పట్టణ ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతాం. పారిశుద్ధ్యం (శానిటేషన్), తాగునీరు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇప్పటికే మున్సిపల్ కమిషనర్, అధికారులతో కలిసి 31, 36 వార్డుల్లో పర్యటించి తక్షణ చర్యలు చేపట్టాం. 2019--24 మధ్య రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైఎస్సార్సీపీకి ప్రజలు 11 సీట్లతో బుద్ధి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతోంది. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు, 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 1969 తర్వాత మళ్లీ ఆ స్థాయిలో నరసాపురం తీర ప్రాంతాన్ని 'అర్నబ్' తుఫాన్ అతలాకుతలం చేసింది. అయినప్పటికీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందస్తు ఆదేశాలతో తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా కాపాడుకున్నాం. ముఖ్యమంత్రి స్వయంగా నరసాపురం పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించి, మెట్రేవు పునరావాస కేంద్రంలో మత్స్యకారులకు ధైర్యం చెప్పారు. విద్యుత్ పునరుద్ధరణ: తుఫాన్ ధాటికి నియోజకవర్గంలో సుమారు 2,000 విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఏర్పాటు చేసిన 500కు పైగా సోలార్ సిస్టమ్స్ దెబ్బతిన్నాయి. విద్యుత్ పునరుద్ధరణ కోసం ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా తెలంగాణ నుంచి వచ్చిన 800 మందితో కలిపి మొత్తం 1,800 మందికి పైగా విద్యుత్ సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. అతి త్వరలోనే అన్ని గ్రామాలకు పూర్తిస్థాయి విద్యుత్ అందిస్తాం. తుఫాన్ బాధిత మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు 50 కేజీల చొప్పున బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలు అందజేశాం. పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న వారికి, పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి 25 కేజీల బియ్యం ఇచ్చాం. వీటితో పాటు నియోజకవర్గంలోని మొత్తం 67,004 రేషన్ కార్డుదారులందరికీ 25 కేజీల చొప్పున ఉచిత బియ్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తుఫాన్ వల్ల 2,711 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 700 హెక్టార్లలో ఉద్యానవన పంటలు, 30,000 కొబ్బరి చెట్లు, వందలాది మామిడి, సపోటా తోటలు దెబ్బతిన్నాయి. గోదావరిలో 445 బోట్లు, 450 వలలు దెబ్బతిన్నాయి. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తరపున ప్రతి కొబ్బరి చెట్టుకు రూ. 1,500, మామిడి చెట్టుకు రూ. 3,000, కూరగాయల సాగుకు హెక్టారుకు రూ. 25,000 చొప్పున పరిహారం అందిస్తాం. అలాగే ఆక్వా రైతులకు, బోట్లు మరియు వలలు నష్టపోయిన మత్స్యకార సోదరులకు ప్రభుత్వ పరంగా పూర్తి పరిహారం అందించి ఆదుకుంటాం. ఈ నెల 24, 26 తేదీల్లో నరసాపురం మండలంలోని 28 పంచాయతీలు, మొగల్తూరు మండలంలోని 17 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమికి ఎలాగైతే అఖండ విజయాన్ని అందించారో, గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోండి - జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి





బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ

జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ భవనంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ.. జాతీయ న్యాయ సేవల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని న్యాయ సేవలు పొందాలని పిలుపునిచ్చారు.జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అకృత్యాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇబ్బందుల్లో ఉన్నవారు ఎవరైనా ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వ్యతిరేకంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి.నాగేశ్వరరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ పి.వెంకటేశ్వరరావు, నేతల రమేష్ బాబు, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) జిల్లా సమన్వయకర్త ఆర్.వినోద్ కుమార్, జి.రాజ్యలక్ష్మి, సీనియర్ న్యాయవాది కూన కృష్ణారావు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మాచర్లలో 12 అక్రమ గ్యాస్ సిలిండర్లు సీజ్ - హోటల్ యజమానులపై కేసులు



మాచర్ల పట్టణంలోని వివిధ హోటళ్లలో అక్రమంగా నిల్వ ఉంచిన 12 గ్యాస్ సిలిండర్లను అధికారులు సీజ్ చేశారు. సోమవారం పల్నాడు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మాచర్ల పట్టణంలోని పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లను గుర్తించారు. వెంటనే 12 సిలిండర్లను సీజ్ చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేశారు.

ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం, వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ నిల్వలపై తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

దీపావళి కాంతుల్లో గ్రామోత్సవం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దీపావళిని పురస్కరించుకుని స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ఆలయ ప్రదక్షిణగా గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామోత్సవంలో స్వామివారి ముందు భక్తులు బాణసంచా, టపాసులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. దీపావళి కాంతులతో ఆలయ ప్రాంగణం శోభాయమానంగా వెలిగిపోయింది.గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

వికలాంగ కార్యకర్తను సత్కరించిన ఎంపీటీసీ పిచ్చుక రాజు

కుక్కునూరు: ఎన్నికల ప్రచారంలో తన కోసం కష్టపడిన కార్యకర్తల సేవలను గుర్తిస్తూ కుక్కునూరు--1 ఎంపీటీసీగా విజయం సాధించిన కూటమి టీడీపీ అభ్యర్థి పిచ్చుక రాజు, వికలాంగ కార్యకర్తను సయ్యద్ యాకూబ్ పాషాను తన నివాసంలో ఘనంగా సత్కరించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు పూలమాల వేసి, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో యాకూబ్ పాషా తన మూడు చక్రాల సైకిల్‌పై గ్రామంలో తిరుగుతూ కూటమి తరపున టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పిచ్చుక రాజుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తడుస్తూనే ప్రచారంలో పాల్గొని తన



అంకితభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పిచ్చుక రాజు మాట్లాడుతూ.. యాకూబ్ పాషాతో పాటు తన విజయానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో తనకు అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లను ఎప్పటికీ మరువబోనని, ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటానని అన్నారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,

గుంటూరులో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ ని కలిసిన కొమెర, ఎన్నికైన కౌన్సిలర్లు





మాచర్లలో వడ్డెర కులం నుంచి ఎన్నికైన కౌన్సిలర్లు.. 17వ వార్డ్ మంజుల వెంకటేశ్వర్లు,15వ వార్డ్ తమ్మిశెట్టి ఏడుకొండలు,13వ వార్డ్ చల్లా నాగమణి భర్త చల్లా రాంబాబు,10వ వార్డ్ చల్లా రమణ కుమారుడు చల్లా సాంబ,

యూనిట్ ఇంచార్జ్ పిట్ల వెంకట దుర్గా కిరణ్ కుమార్ లు కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల టిడిపి పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, ఎన్నికైన కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

అక్రమ నాటుసారా తయారీకి తరలిస్తున్న 750 కిలోల బెల్లం పట్టివేత

అశోక్ లేలాండ్ ట్రక్కు స్వాధీనం.. ముగ్గురిపై కేసు నమోదు

నాటుసారా తయారీకి అక్రమంగా బెల్లం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 750 కిలోల బెల్లంతో పాటు అశోక్ లేలాండ్ ట్రక్కును స్వాధీనం చేసుకున్నారు.

డిప్యూటీ కమిషనర్ దత్తురాజ్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ నవీన్ చంద్ర ఆదేశాల మేరకు, మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కరంచంద్ పర్యవేక్షణలో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో దర్గా తండా నుంచి ఈదులపూసపల్లి వెళ్లే రహదారిపై వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ ట్రక్కులో అక్రమంగా బెల్లం తరలిస్తున్న బదావత్ రాంప్రసాద్, భూక్య సాగర్, బదావత్ బిచ్చ పట్టుబడ్డారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి, బెల్లం, ట్రక్కును స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు.

ఈ దాడుల్లో డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ గురునాథ్, మహబూబాబాద్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది బలరాం, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

దాడులు చేస్తున్నా ఆగని నాటుసారా తయారీ.. బెల్లం సరఫరాపై నిఘా ఏదీ?

మహబూబాబాద్ ప్రాంతంలో గుడుంబా, నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం అక్రమ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా తయారీ కొనసాగుతుండగా, ఎక్సైజ్ అధికారులు తరచూ దాడులు నిర్వహించి బెల్లం నిల్వలను, తరలింపుదారులను పట్టుకుంటున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బెల్లం ఎక్కడి నుంచి వస్తోంది? ఎవరికి సరఫరా అవుతోంది?

ఇతర ప్రాంతాల నుంచి లారీలు, ట్రక్కుల ద్వారా భారీ మొత్తంలో బెల్లం మహబూబాబాద్ ప్రాంతానికి చేరుతున్నట్లు స్థానికంగా ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడికి చేరిన బెల్లాన్ని చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి వివిధ ప్రాంతాలకు తరలిస్తూ విక్రయిస్తున్నారనే ప్రచారం ఉంది. దీంతో కేవలం రహదారులపై వాహన తనిఖీలు నిర్వహించి, బెల్లం పట్టుకోవడంతోనే అక్రమ నాటుసారా తయారీని అరికట్టడం సాధ్యం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారీ వాహనాల ద్వారా బెల్లం దిగుమతి అవుతున్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపాల్సిన అవసరం ఉంది. బెల్లం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు, నిల్వ కేంద్రాలు, టోకు వ్యాపారులు, అక్రమ విక్రయదారులపై నిరంతర నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాటుసారా తయారీదారులను పట్టుకోవడమే కాకుండా, ఆ తయారీకి అవసరమైన ముడిసరుకు సరఫరా వ్యవస్థను కూడా పూర్తిస్థాయిలో నియంత్రించినప్పుడే గుడుంబా తయారీకి అడ్డుకట్ట పడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

శర్మ కృష్ణ పద్మ కే మా మద్దతు



మాచర్ల మండలం లోని పశువేముల గ్రామ టీడీపీ సర్పంచ్ అభ్యర్థి గా శర్మ కృష్ణ పద్మ కే మా మద్దతు అని గ్రామ టీడీపీ నాయకులు పోచమల్ల చెన్నకేశవులు, పండ్ల సైదులు, మట్టపల్లి కొండ తెలిపారు. ఈ విషయం పై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను అని అన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 10, 2026

'రామాయణ' రికార్డు... దీపావళి రోజు భారీ వసూళ్లు...



బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'రామాయణ' సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్ల మార్కును చేరువైంది. ముఖ్యంగా దీపావళి సందర్భంగా భారీ వసూళ్లు సాధించి సరికొత్త రికార్డును సృష్టించింది.

దీపావళి ఆదివారం కావడంతో సినిమాకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభించింది. ఒక్కరోజే భారత్‌లో రూ.56.15 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. దీంతో 2023లో సల్మాన్ ఖాన్ నటించిన 'టైగర్ 3' దీపావళి రోజు సాధించిన రూ.44.50 కోట్ల రికార్డును అధిగమించింది. ఇప్పటి వరకూ దీపావళికి బాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల లిస్ట్ మొదటి స్థానంలో నిలిచింది. 2024లో వచ్చిన 'సింగమ్ ఎగైన్' రూ.43.50 కోట్ల వసూళ్లతో టాప్ 2లో ఉంది.'రామాయణ' విడుదలైన తొలి రోజు భారత్‌లో రూ.64.85 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. రెండో రోజు రూ.48.05 కోట్లు, మూడో రోజు రూ.69.80 కోట్లు రాబట్టింది. ఇక నాలుగో రోజు దీపావళి సందర్భంగా రూ.56.15 కోట్లను ఖాతాలో వేసుకుంది. దీంతో భారత్‌లో మొత్తం నెట్ వసూళ్లు రూ.238.85 కోట్లకు చేరాయి. గ్రాస్ వసూళ్లు రూ.285.20 కోట్లుగా నమోదయ్యాయి. ఓవర్సీస్‌లో రూ.214 కోట్ల గ్రాస్ వసూళ్లు రావడంతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం కలెక్షన్లు రూ.499.20 కోట్లకు చేరుకున్నాయి. ఇక గతంలో ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' తొలి నాలుగు రోజుల్లో భారత్‌లో సాధించిన రూ.237 కోట్ల నెట్ వసూళ్లను కూడా 'రామాయణ' అధిగమించింది.

ముక్కు సర్జరీ తర్వాత అమ్మ ఓకే చెప్పింది: జాన్వీ కపూర్



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవితో ఉన్న అనుబంధం గురించి పంచుకున్నారు. సినిమాల్లోకి రావాలన్న తన నిర్ణయంపై మొదట ఆమె అంతగా ఆసక్తి చూపలేదన్నారు. 2018లో 'ధడక్'తో జాన్వీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. అయితే తాను సినిమాల్లోకి వస్తానని చెప్పగానే తన తల్లి సంకోచించారని జాన్వీ తెలిపారు. "నేను సినిమాల్లోకి రావాలనుకుంటున్నానని అమ్మకు చెప్పినప్పుడు ఆమె ఆశ్చర్యపోయింది. 'ఈ రంగంలోకి వస్తే నీ జీవితాన్ని పూర్తిగా దీనికే అంకితం చేయాలి' అని చెప్పింది. అంతకుముందు నా విషయంలో ఆమెకు అంత నమ్మకం ఉండేది కాదు. కానీ నేను ముక్కుకు సర్జరీ చేయించుకున్న తర్వాత మాత్రం నాలో నటిగా కొనసాగే లక్షణాలున్నాయని ఓకే చెప్పింది" అని జాన్వీ గుర్తుచేసుకున్నారు.

తన అందం, వ్యక్తిగత రూపానికి సంబంధించిన విషయాల్లోనూ తన తల్లి ప్రభావం ఉందని జాన్వీ గతంలో పలుమార్లు వెల్లడించారు. అదే సమయంలో సోషల్ మీడియాలో కనిపించే అందానికి సంబంధించిన ప్రమాణాలను చూసి యువతులు ప్రభావితం కావొద్దని సూచించారు.



ఆ ఘటనతో బాధపడ్డా: ఉత్తరాఖండ్ వివాదంపై స్పందించిన సింగర్

ప్రముఖ పంజాబీ గాయకుడు దలేర్ మెహందీ ఉత్తరాఖండ్ వివాదంపై స్పందించారు. తన ప్రదర్శన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై దీపావళి సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన అభిమానులకు, కుటుంబ సభ్యులకు, సంగీత పరిశ్రమకు కృతజ్ఞతలు తెలిపారు.

"ఇన్నేళ్లుగా నన్ను ఆదరిస్తున్నారు. ప్రదర్శనలు ఇచ్చిన ప్రతి వేదికపై ఎంతో ప్రేమను అందించారు. కానీ, ఇటీవల నేను ఎదుర్కొన్న అనుభవం మాత్రం మాటల్లో చెప్పలేనంతగా బాధపెట్టింది. మీరు నాకు అండగా నిలిచిన తీరు, నా తరఫున మాట్లాడిన విధానం, నాపై మీరు చూపించిన నమ్మకం, ప్రేమ అన్నీ నాకు ఎంత ధైర్యాన్ని ఇచ్చాయో మాటల్లో చెప్పలేను. మీ సందేశాలన్నీ చదివాను. నా మనసు కృతజ్ఞతతో నిండిపోయింది" అని అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. "ఆ సమయంలో నా కుటుంబమే నాకు అతిపెద్ద బలంగా మారింది. నా సోదరుడు నాకు అండగా నిలబడ్డాడు. మొత్తం సంగీత ప్రపంచం నాకోసం నిలబడింది. ఇలాంటి వారు పక్కన ఉన్నందుకు ఎంతో అదృష్టవంతుడిని. ఒక కళాకారుడి ప్రయాణం గురించి, ఆయన సాధించిన విజయాల గురించి ఆయన ఈ లోకంలో లేనప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటారు. కానీ, నేను బతికుండగానే ఈ ప్రేమను చూడగలిగాను. ప్రతి సందేశానికి సమాధానం ఇవ్వలేకపోయి ఉండొచ్చు. కానీ, మీ ప్రేమను, అభిమానాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను" అని దలేర్ మెహందీ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

ఇండస్ట్రీలో తన మార్క్ పాటలతో సినీ ప్రియులను అలరించిన దలేర్ మెహందీ.. తెలుగులోనూ పలు హిట్ సాంగ్స్ పాడారు. గేమ్ ఛేంజర్ (జరగండి.. జరగండి), బాహుబలి 2 (సాహోరే బాహుబలి), బాద్‌షా (బంతి పూల జానకి)లతో తెలుగు ఆడియన్స్‌ను ఆకట్టుకున్నారు.

సూరీడే చిమ్మచీకట్లోన నా చూపుల్లా ఉదయించాలి!



కథానాయకుడు నాగచైతన్య.. దర్శకుడు కార్తీక్ దండు కలయికలో రూపొందుతోన్న సినిమా 'వృషకర్మ'. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. స్పర్శ్ శ్రీవాస్తవ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రం డిసెంబరు 4న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం 'స్వాగ్ ఆఫ్ అర్జున్' పేరుతో ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. "సూరీడే చిమ్మచీకట్లోన నా చూపుల్లా ఉదయించాలి.." అంటూ సాగిన ఈ పాటకి అజనీష్ లోక్‌నాథ్ స్వరాలందించడంతో పాటు స్వయంగా ఆలపించారు. అభినవకవి సాహిత్యమందించారు. విజయ్ బిన్నీ నృత్యరీతులు సమకూర్చారు. ఓ అసాధారణ సాహస యాత్రకి సిద్ధమవుతున్న ట్రెజర్ హంటర్‌గా ఈ పాటలో చైతన్యని పరిచయం చేసిన తీరు ఆకర్షణగా నిలిచింది. "ఇది పురాణాంశాలతో ముడిపడిన హారర్ యాక్షన్ థ్రిల్లర్. ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని అందించేలా ఉంటుంది" అని చిత్ర బృందం తెలిపింది.

ఓటీటీలోకి కొత్త సినిమాలు... 'రణబాలి' ఎప్పుడంటే!



ఇటీవల విడుదలై ఆదరణ సొంతం చేసుకున్న సినిమాలు ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాయి. వాటిలో విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో నటించిన రణబాలి ఒకటి కాగా.. సీనియర్ నటి ఆమని, అన్నపూర్ణ నటించిన 'హ్యాపీ జర్నీ' మరోటి. ఈ రెండూ ఒకేరోజు డిజిటల్ ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

విజయ్ దేవరకొండ, రష్మిక నటించిన రణబాలి సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్‌పై ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్నప్పటికీ తాజాగా నెట్‌ఫ్లిక్స్ అధికారిక విడుదల తేదీని ప్రకటించింది. నవంబర్ 13 నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది . తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 'రణబాలి' స్ట్రీమింగ్ కానుంది.

నవంబర్ 13నే హ్యాపీ జర్నీ..

ఇక ఆమని, ఝాన్సీ, అన్నపూర్ణ నటించిన తాజా చిత్రం 'హ్యాపీ జర్నీ'. సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. నవంబర్ 13 నుంచి సన్ నెక్ట్స్ వేదికగా అందుబాటులోకి రానుంది. అభిరామ్ నాయుడు దర్శకత్వం వహించిన 'హ్యాపీ జర్నీ' తెలుగుతో పాటు మలయాళ, కన్నడ, తమిళ భాషల్లోనూ స్ట్రీమింగ్ కానుంది.



అందమైన ప్రేమకథ

సాత్విక్ వర్మ, అనీ జంటగా తెరకెక్కుతున్న చిత్రం - 'తొలి ప్రేమకథ'. సాయిలక్ష్మణ్ అల్లు దర్శకత్వం వహిస్తున్నారు. లతా.కె నిర్మాత. ఈ సినిమా టీజర్ ఆవిష్కరణ వేడుక ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. కథానాయకుడు ఆకాష్ పూరి, దర్శకుడు శైలేష్ కొలను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శైలేష్ కొలను మాట్లాడుతూ "ప్రేమకథల కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్న సమయంలోనే ఈ చిత్రం వస్తోంది. టీజర్ చాలా బాగుంది. సంగీతం, విజువల్స్ చూస్తుంటే... కచ్చితంగా థియేటర్లలో చూడాల్సిన సినిమా అనిపిస్తోంది. నేను థియేటర్‌లో ఈ సినిమా చూస్తా" అన్నారు. "సంగీత ప్రధానమైన ప్రేమకథ ఇది" అన్నారు సాత్విక్ వర్మ. అందమైన కథతో రూపొందిన ఓ అందమైన చిత్రమిదన్నారు దర్శకుడు.

సూర్య ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్... వసూళ్లలో 'సీన్' మావా



సూర్య మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం 'సీన్' భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.145 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టినట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

ఈ ఏడాది వరుసగా.. సూర్య నటించిన మూడో చిత్రం కూడా భారీ విజయాన్ని అందుకోవడం విశేషం. ఇప్పటికే 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రాలతో విజయాలు అందుకున్న ఆయన.. ఇప్పుడు 'సీన్'తో మరో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. త్వరలోనే ఈ సినిమా రూ.200 కోట్ల క్లబ్‌లోకి చేరుతుందని ట్రేడ్ వర్గాల అంచనా.

ఇక ఈ చిత్రంలో సూర్య డీఎస్పీ ప్రేమ్‌రాజ్‌గా విభిన్నమైన పోలీసు పాత్రలో కనిపించారు. జీతూ మాధవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నజ్రియా నజీమ్, నస్లెన్, ఆనంద్‌రాజ్, లాల్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ రాజ్‌ప్రియన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై జ్యోతిక, సూర్య స్వయంగా ఈ సినిమాను నిర్మించడం విశేషం.

'రామాయణ'ను వెనక్కి నెట్టిన 'గాడ్జిల్లా'..



జపాన్‌కు చెందిన టోహో సంస్థ నిర్మించిన భారీ చిత్రం 'గాడ్జిల్లా మైనస్ జీరో' . నవంబరు 6న విడుదలైన ఈ మూవీ.. వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తోంది. ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద రణ్‌బీర్ కపూర్ నటించిన 'రామాయణ' ను వెనక్కి నెట్టి అగ్రస్థానంలో నిలిచింది. శుక్రవారం నుంచి ఆదివారం వరకు అక్కడ ఈ చిత్రం 31.6 మిలియన్ డాలర్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల అంచనా. మరోవైపు 'రామాయణ' 8.7 మిలియన్ డాలర్లతో ఐదో స్థానానికి పరిమితమైంది. నాలుగు రోజుల ఓపెనింగ్ వీకెండ్‌తో కలిపి ఈ సినిమా అక్కడ 12.2 మిలియన్ డాలర్లు రాబట్టింది.

'గాడ్జిల్లా మైనస్ జీరో'ను కేవలం 19 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. 'రామాయణ' నిర్మాణానికి సుమారు 210 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు సమాచారం. అంటే 'రామాయణ' బడ్జెట్‌లో దాదాపు తొమ్మిదో వంతు ఖర్చుతో ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా తొలి వారాంతపు వసూళ్లలో మాత్రం 'గాడ్జిల్లా' 63 మిలియన్ డాలర్లు రాబట్టగా.. 'రామాయణ' నాలుగు రోజుల్లో 55 మిలియన్ డాలర్లు (సుమారు రూ.500 కోట్లు) వసూలు చేసింది. ఇందులో భారత్ నుంచే 30 మిలియన్ డాలర్లకు పైగా వచ్చినట్లు అంచనా. ఇక, 2023లో వచ్చిన విజయవంతమైన 'గాడ్జిల్లా మైనస్ వన్' చిత్రానికి సీక్వెల్ ఇది. ఈ సినిమాకు తకాషి యమజాకి దర్శకత్వం వహించారు.

ఇంతకీ 'గాడ్జిల్లా మైనస్ జీరో' కథేంటి?

ఈ చిత్రం 1949 నేపథ్యంలో సాగుతుంది. రెండో ప్రపంచ యుద్ధం నుంచి జపాన్ కోలుకుంటున్న సమయంలో మరో భారీ ముప్పు ఎదురవుతుంది. భయంకర రాక్షస జీవి కింగ్ ఘిడోరా రూపంలో ఆ ప్రమాదం ఎదురవుతుంది. ఆ ప్రమాదాన్ని ఎలా ఎదుర్కొన్నారు? ఎలాంటి పోరాటం చేశారు? అనేది కథ.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775